# మరో ఉదయం

TELUGU DAILY & NEWS CHANNEL

సంపుటి : 09 సంచిక : 182 పేజీలు : 08, వెల రూ. 5రూ/ గురువారం- 10 - జూలై- 2025


## ఆంధ్రజ్యోతి' ఎండీ రాధాకృష్ణ అంటే మాకూ గౌరవమే



## శ్రీవారి భక్తులకు గుడ్‌న్యూస్

- భక్తులకు రుచికరమైన అన్నప్రసాదం అందించాలనే లక్ష్యంతో టీటీడీ కీలక నిర్ణయం
- రాత్రి అన్న ప్రసాదంలోనూ ప్రత్యేక వడ్డింపు!
- శ్రీవారి దర్శనం విషయంలో ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్న దేవస్థానం
- అన్నప్రసాదం విషయంలోనూ పలు జాగ్రత్తలు
- శ్రీవారి భక్తులకు రుచికరమైన, నాణ్యమైన అన్నప్రసాదం అందించేలా చర్యలు
- తాజాగా తిరుమల శ్రీవారి భక్తులకు ఇకపై రాత్రి వేళ కూడా అన్నప్రసాదంలో వడలు వడ్డించాలని నిర్ణయం



శ్రీవారి భక్తులకు రుచికరమైన, నాణ్యమైన అన్నప్రసాదం అందించేలా టీటీడీ ఎప్పటికప్పుడు చర్యలు చేపడుతోంది. అందులో భాగంగానే తాజాగా తిరుమల తిరుపతి దేవస్థానం కీలక నిర్ణయం తీసుకుంది.తిరుమలకు వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు టీటీడీ చర్యలు తీసుకుంటున్న సంగతి తెలిసిందే. శ్రీవారి దర్శనం విషయంలో ఇబ్బందులు - మిగతా 2 లో

## జగన్ కాన్వాయ్ నుంచి జారిపడ్డ వైసీపీ నేత




- బంగారుపాళ్యంలో ఉద్రిక్తంగా మారిన జగన్ పర్యటన
- అనుమతి లేకున్నా భారీ వాహనాలతో వైసీపీ శ్రేణుల రోడ్ షో
- నియంత్రణకు పోలీసుల స్వల్ప లాఠీఛార్జ్
- హెలిప్యాడ్ వద్ద తోపులాట, కాన్వాయ్ నుంచి జారిపడ్డ నేత
- ఇది దండయాత్రలా ఉందంటూ టీడీపీ నేతల విమర్శలు

## కేంద్ర ప్రభుత్వం ఇప్పుడేం చెబుతుంది?




గుజరాత్‌లో కుప్పకూలిన గంభీర వంతెన

ప్రమాదంలో పది మందికి పైగా మృతి

ప్రజల ప్రాణాలకు గ్యారెంటీ లేదన్న కవిత

ప్రమాదాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్సీ కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం

బీజేపీ గొప్పగా చెప్పుకునే 'గుజరాత్ మోడల్', 'డబుల్ ఇంజన్ సర్కార్' పనితీరు ఇదేనా

అంటూ ఘాటు విమర్శ

డబుల్ ఇంజన్ ప్రభుత్వాలు ఉన్న రాష్ట్రాల్లోనే వంతెనలు ఎందుకు కూలుతున్నాయని

కేటీఆర్ ప్రశ్నించారు

## కాంగ్రెస్ పెద్దలను కలవకుండానే ఢిల్లీ నుంచి హైదరాబాద్ చేరుకున్న రేవంత్ రెడ్డి

- ఢిల్లీలో పలువురు కేంద్ర మంత్రులతో భేటీ అయిన రేవంత్
- రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన అంశాలపై చర్చలు జరిపిన సీఎం
- కపిల్ దేవ్, అజయ్ దేవగణ్‌లతో భేటీ
- రాబోయే ఖేలో ఇండియా క్రీడలను, 2036 ఒలింపిక్స్‌లోని కొన్ని ఈవెంట్లను రాష్ట్రంలో నిర్వహించాలని విజ్ఞప్తి
- కేంద్ర క్రీడల శాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయతో భేటీ అయి, తెలంగాణలో క్రీడా విశ్వవిద్యాలయం ఏర్పాటుకు సహకరించాలని కోరారు.
- ఈ పర్యటనలో రాజకీయాలతో పాటు క్రీడా, సినీ రంగ ప్రముఖులతోనూ సీఎం సమావేశమయ్యారు
- ప్రముఖ బాలీవుడ్ నటుడు అజయ్ దేవగన్ కూడా సీఎంను కలిసి రాష్ట్రంలో ఫిల్మ్ స్టూడియో నిర్మాణానికి ఆసక్తి



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన రెండు రోజుల ఢిల్లీ పర్యటనను ముగించుకుని హైదరాబాద్‌కు తిరిగి వచ్చారు. రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై కేంద్ర మంత్రులతో చర్చించేందుకు ఆయన దేశ రాజధానికి వెళ్లారు. ఈ పర్యటనలో ఆయన పూర్తిగా పాలనాపరమైన అంశాలపైనే దృష్టి సారించడం గమనార్హం.పర్యటనలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి పలువురు కేంద్ర మంత్రులతో సమావేశమయ్యారు. కేంద్ర క్రీడల శాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయతో భేటీ అయి, తెలంగాణలో క్రీడా విశ్వవిద్యాలయం ఏర్పాటుకు సహకరించాలని కోరారు. రాబోయే ఖేలో ఇండియా క్రీడలను, 2036 ఒలింపిక్స్‌లోని కొన్ని ఈవెంట్లను రాష్ట్రంలో నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, పీయూష్ గోయల్‌తో సమావేశమై రాష్ట్రానికి యూరియా సరఫరా, జహీరాబాద్ స్మార్ట్ సిటీకి నిధులు, వరంగల్ విమానాశ్రయం అభివృద్ధి, పారిశ్రామిక కారిడార్లకు ఆర్థిక చేయూత వంటి అంశాలపై చర్చించారు.ఈ పర్యటనలో రాజకీయాలతో పాటు క్రీడా, సినీ రంగ - మిగతా 2 లో

## రేవంత్ రెడ్డి విజ్ఞప్తికి కేంద్రమంత్రి గ్రీన్ సిగ్నల్

- యూరియా అధిక వాడకంపై ఆందోళన
- తెలంగాణకు అవసరమైన యూరియా సరఫరాకు జేపీ నడ్డా హామీ
- ఎరువుల సరఫరాకు మంత్రి జేపీ నడ్డా ఆదేశాలు
- యూరియా వాడకం 21 శాతం పెరగడంపై కేంద్రం ఆందోళన
- ఎరువులు పక్కదారి పట్టకుండా చూడాలని అధికారులకు సూచన
- సేంద్రియ సాగుకు 'ప్రణామ్' పథకం ద్వారా ప్రోత్సాహం



తెలంగాణకు అవసరమైన యూరియా కోటాను పెంచాలన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తికి కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. రాష్ట్ర రైతాంగానికి ఎరువుల కొరత రాకుండా చూస్తామని హామీ ఇచ్చింది. అయితే, అదే సమయంలో రాష్ట్రంలో యూరియా వాడకం పెరగడంపై ఆందోళన వ్యక్తం చేసింది.ఇటీవల ఢిల్లీ పర్యటనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రులతో భేటీ అయి రాష్ట్రానికి యూరియా కోటాను పెంచాలని కోరారు. ఈ విజ్ఞప్తిపై స్పందించిన కేంద్ర రసాయనాలు, ఎరువుల శాఖ మంత్రి జేపీ నడ్డా, రాష్ట్ర అవసరాలకు అనుగుణంగా యూరియాను వెంటనే సరఫరా - మిగతా 2 లో

## మైనింగ్ ప్రాంతాల అభివృద్ధిలో కీలక పాత్ర కలెక్టర్లదే

- డిస్టిక్ మినరల్ ఫౌండేషన్ స్థాపించి పదేళ్లు అయ్యిందని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు
- మైనింగ్ ప్రక్రియ మొత్తం పారదర్శకంగా జరుగుతోందనిం
- కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు
- మైనింగ్ ద్వారా వచ్చే ప్రతి పైసకు అకౌంటబిలిటీ ఉంటుందని ఉద్ఘాటించారు
- గతంలో ఇల్లీగల్ మైనింగ్ జరిగేదని విమర్శించారు




## భారత్‌పై చైనా 'వాటర్ బాంబ్'

- సరిహద్దులో అతిపెద్ద డ్యాం నిర్మాణం
- 'చైనా మిలటరీ కంటే ఆనకట్టే ప్రమాదం'
- చైనా వాటర్ బాంబ్‌గా ఉపయోగించే అవకాశం ఉందని అరుణాచల్‌ప్రదేశ్ సీఎం పెమా ఖండూ వ్యాఖ్య
- భారత్‌తో సరిహద్దులో ప్రపంచంలోనే అతిపెద్ద జల విద్యుత్ డ్యాంను చైనా నిర్మిస్తుండటం ఆందోళన కలిగిస్తోంది
- చైనా మిలటరీ కంటే ఈ డ్యాంతోనే అతిపెద్ద ప్రమాదం పొంచి ఉందన్నారు
- చైనా వ్యూహాలకు దీటుగా భారత్ కూడా పలు చర్యలు



భారత్‌తో సరిహద్దులో ప్రపంచంలోనే అతిపెద్ద జల విద్యుత్ డ్యాంను చైనా నిర్మిస్తుండటం ఆందోళన కలిగిస్తోంది. దీన్ని చైనా వాటర్ బాంబ్‌గా ఉపయోగించే అవకాశం ఉందని అరుణాచల్‌ప్రదేశ్ సీఎం పెమా ఖండూ పీటీఐ ఇంటర్వ్యూలో వ్యాఖ్యానించారు. చైనా మిలటరీ కంటే ఈ డ్యాంతోనే అతిపెద్ద ప్రమాదం పొంచి ఉందన్నారు. చైనా వ్యూహాలకు దీటుగా భారత్ కూడా పలు చర్యలు తీసుకుంటోంది.భారత్‌లోని అరుణాచల్‌ప్రదేశ్‌కు సమీపంలో ప్రపంచంలోనే అతిపెద్ద జలవిద్యుత్ డ్యాంను చైనా నిర్మిస్తోంది. దీనికి యార్లుంగ్ త్సాంగ్పో ఆనకట్టగా పేరుపెట్టింది. టిబెట్‌లో యార్లుంగ్ సాంగ్పో నదిగా ప్రసిద్ధమైన బ్రహ్మపుత్ర నదిపై ఈ జల విద్యుత్ ప్రాజెక్టు నిర్మాణానికి 2024లో చైనా సర్కారు ఆమోదం తెలిపింది. 137 బిలియన్ డాలర్ల వ్యయంతో ఐదేళ్లలో దీన్ని నిర్మించాలని డ్రాగన్ లక్ష్యంగా పెట్టుకుంది. ఇది 60 వేల మెగావాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేయగలదు.

**'చైనా మిలటరీ కంటే ఆనకట్టే ప్రమాదం'**

బ్రహ్మపుత్రనది భారత్‌లోని అరుణాచల్‌ప్రదేశ్‌లోకి ప్రవేశించేందుకు మలుపు తిరిగే ప్రదేశంలో ఈ ప్రాజెక్టును - మిగతా 2 లో

## మంత్రులకు చంద్రబాబు వార్నింగ్



- మంత్రులు సంతృప్తికరంగా పనిచేయడం లేదు
- మంత్రుల పనితీరుపై సీఎం చంద్రబాబు తీవ్ర అసంతృప్తి
- విపక్షాల తప్పుడు ప్రచారాన్ని సమర్థంగా తిప్పికొట్టాలని ఆదేశం
- పనితీరు బాగోకపోతే కొత్తవారికి అవకాశం ఇస్తానని స్పష్టీకరణ
- ఏపీఎండీసీ బాండ్లలో పెట్టుబడులు పెట్టొద్దని 200 కంపెనీలకు ఈ-మెయిళ్లు
- వైకాపా కుట్రలపై సీఎం చంద్రబాబు ఆగ్రహం

మంత్రులెవరూ సంతృప్తికరంగా పనిచేయడం లేదని మంత్రివర్గ సమావేశంలో సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. మహిళా ఎమ్మెల్యేను కించపరిస్తే ఎందుకు స్పందించలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. జరుగుతున్న పరిణామాలపై ప్రతి మంత్రీ అప్రమత్తంగా ఉండాలన్నారు. ఏడాది వ్యవధిలో నిత్యావసరాల ధరలు గణనీయంగా తగ్గించామని సీఎం చెప్పారు. ప్రజలకు లబ్ధి చేకూర్చడంలో మంత్రివర్గ ఉపసంఘం బాగా కృషి చేసిందన్నారు. చేసిన మంచిని ప్రజలకు చెప్పడంలో విఫలమయ్యారని చంద్రబాబు

## డిసెంబర్ నాటికి ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల క్వార్టర్లు




నిర్మాణంలోని ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ క్వార్టర్లను పరిశీలించిన సభాపతి

ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు ఈ డిసెంబర్ నాటికి అందుబాటులో ఉంటాయన్న సభాపతి

చట్టసభ సభ్యుల కోసం మొత్తం 12 టవర్లలో 288 క్వార్టర్లు నిర్మాణం

35 మంది మంత్రులు, 36 న్యాయమూర్తుల క్వార్టర్స్ మార్చి నాటికి అందుబాటులోకి

శరవేగంగా శాశ్వత సచివాలయం, హైకోర్టు నిర్మాణ పనులు

మొదటిపేజీ తరువాయి

## కేంద్ర ప్రభుత్వం ఇప్పుడేం చెబుతుంది?



గుజరాత్‌లో మరో వంతెన కూలిన ఘటనపై బీఆర్ఎస్ నేతలు తీవ్రంగా స్పందించారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో వరుసగా చోటుచేసుకుంటున్న ఈ ప్రమాదాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్సీ కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ గొప్పగా చెప్పుకునే 'గుజరాత్ మోడల్', 'డబుల్ ఇంజన్ సర్కార్' పనితీరు ఇదేనా అంటూ ఘాటు విమర్శలు చేశారు. డబుల్ ఇంజన్ ప్రభుత్వాలు ఉన్న రాష్ట్రాల్లోనే వంతెనలు ఎందుకు కూలుతున్నాయని కేటీఆర్ ప్రశ్నించారు. ఈ ఘటనతో బీజేపీ డబుల్ ఇంజన్ మోడల్ మరోసారి బయటపడిందని ఆయన అన్నారు. ప్రజల ప్రాణాలు తీస్తున్న ఇలాంటి నిర్లక్ష్యంపై బీజేపీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. జాతీయ రహదారుల భద్రతా సంస్థ (ఎన్‌డీఎస్ఏ) లేదా ఇతర ఏజెన్సీలతో ఈ ఘటనపై విచారణ జరిపించాలని కోరారు. ఇదే అంశంపై ఎమ్మెల్సీ కవిత కూడా స్పందిస్తూ, డబుల్ ఇంజన్ సర్కార్ పాలనలో ప్రజల ప్రాణాలకు గ్యారెంటీ లేకుండా పోయిందని విమర్శించారు. "మొన్న మోర్బీ వంతెన కూలి వందల మంది చనిపోయిన ఘటన మరువక ముందే, ఇప్పుడు గంభీర వంతెన కూలి పది మంది మృతి చెందడం బాధాకరం. బీజేపీయేతర రాష్ట్రాల్లో చిన్న సంఘటన జరిగితే రాద్ధాంతం చేసే కేంద్ర ప్రభుత్వం, ఇప్పుడు ఏం సమాధానం చెప్తుంది?" అని కవిత ప్రశ్నించారు. గుజరాత్‌లోని వడోదర జిల్లాలో మహిసాగర్ నదిపై ఉన్న గంభీర వంతెన మంగళవారం కుప్పకూలింది. ఈ దుర్ఘటనలో పలు వాహనాలు నదిలో పడిపోగా, సుమారు పది మంది ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం.

## డిసెంబర్ నాటికి ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల క్వార్టర్లు



రాజధాని అమరావతిలో పనులు ఊపందుకున్నాయి. ప్రతిష్టాత్మక సంస్థల నిర్మాణాల పనులు శరవేగంగా జరుగుతున్నాయి. శాశ్వత సచివాలయం, హైకోర్టు నిర్మాణం పనులు వేగం పుంజుకున్నాయి. గత నెలలో అమరావతికి వచ్చిన నిపుణుల బృందం ఐకానిక్ టవర్లు, శాశ్వత హైకోర్టు పునాదులను పరిశీలించింది. వారి సూచనల మేరకు ముందుకు సాగుతున్నారు. ఈ క్రమంలో అమరావతిలో నిర్మాణంలో ఉన్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల క్వార్టర్లను సభాపతి అయ్యన్నపాత్రుడు పరిశీలించారు. ఈ డిసెంబర్ నాటికి అమరావతిలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అమరావతి క్వార్టర్స్‌లోనే ఉంటారని స్పీకర్ అయ్యన్నపాత్రుడు అన్నారు. అక్కడ జోరుగా పనులు సాగుతున్న పనుల తీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. నియోజకవర్గాల పునర్విభజనను దృష్టిలో పెట్టుకుని నివాస సముదాయాలు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచనలు చేశారు. చట్టసభ సభ్యుల కోసం మొత్తం 12 టవర్లలో 288 క్వార్టర్లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. మార్చి నాటికి అందుబాటులోకి : 35 మంది మంత్రులు, 36 న్యాయమూర్తుల క్వార్టర్స్ మార్చి నాటికి అందుబాటులోకి వస్తాయన్నారు. స్పీకర్, డిప్యూటీ స్పీకర్, మండలి ఛైర్మన్, డిప్యూటీ ఛైర్మన్ నివాస సముదాయాలు మంత్రుల క్వార్టర్స్‌తో పాటే ప్రత్యేక గుర్తింపు ఉండేలా చూడాలని సూచించారు. స్విమ్మింగ్ పూల్, ఆసుపత్రి, క్లబ్ హౌస్ వంటివి కూడా అందుబాటులో ఉండేలా చూడాలని అధికారులను స్పీకర్ ఆదేశించారు. సోలార్, గ్రౌండ్ వాటర్ రీఛార్జ్, వేస్ట్ వాటర్ యూజెస్ వంటి అన్ని వసతులు ఉండేలా చూడాలని దిశానిర్దేశం చేశారు. ముఖ్యమంత్రి అధికారిక నివాసం, రాజ్ భవనన్‌లు కృష్ణా నది వెంబడి ఉంటాయన్నారు.

## కాంగ్రెస్ పెద్దలను కలవకుండానే ఢిల్లీ నుంచి హైదరాబాద్ చేరుకున్న రేవంత్ రెడ్డి



ప్రముఖులతోనూ సీఎం సమావేశమయ్యారు. టీమిండియా మాజీ కెప్టెన్ కపిల్ దేవ్‌తో భేటీ కాగా, తెలంగాణలో క్రీడాభివృద్ధికి తన పూర్తి సహకారం అందిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ప్రముఖ బాలీవుడ్ నటుడు అజయ్ దేవగణ్ కూడా సీఎంను కలిసి రాష్ట్రంలో ఫిల్మ్ స్టూడియో నిర్మాణానికి ఆసక్తి చూపారు. అయితే, ఈ పర్యటనలో రేవంత్ రెడ్డి ఏఐసీసీ పెద్దలతో ఎవరితోనూ భేటీ కాకుండానే తిరిగి రావడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. c

## రేవంత్ రెడ్డి విజ్ఞప్తికి కేంద్రమంత్రి గ్రీన్ సిగ్నల్



చేయాలని అధికా రులను ఆదేశించారు. సరఫరా అయిన యూరియాను వ్యవసా యేతర పనులకు మళ్లించకుండా కఠిన చర్యలు తీసుకోవాలని, అన్ని జిల్లాలకు సక్రమంగా పంపిణీ జరిగేలా చూడాలని ఆయన స్పష్టం చేశారు. అదే సమయంలో, తెలంగాణలో యూరియా వాడకం పెరగడంపై మంత్రి నడ్డా ఆందోళన వ్యక్తం చేశారు. 2024-25 యాసంగి సీజన్‌లో రాష్ట్రంలో యూరియా అమ్మకాలు ఏకంగా 21 శాతం పెరిగాయని ఆయన గుర్తు చేశారు. రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి, సేంద్రియ సాగును ప్రోత్సహించేందుకు కేంద్రం సిద్ధంగా ఉందని తెలిపారు. 'ప్రణామ్' పథకం కింద రాష్ట్రాలకు ప్రత్యేక ప్రోత్సాహకాలు అందిస్తామని ఆయన వివరించారు.

# భారత్‌పై చైనా 'వాటర్ బాంబ్'

మొదటిపేజీ తరువాయి

నిర్మిస్తున్నారు. ఈ ప్రాజెక్టు సాయంతో చైనా బ్రహ్మపుత్ర నదిలో జల ప్రవాహాన్ని నియంత్రించగలదు. భారీ మోతాదులో వరద నీటిని భారత భూభాగంపైకి వదిలి విధ్వంసం సృష్టించగలదు. అందుకే దీన్ని వాటర్ బాంబ్‌గా అరుణాచల్‌ప్రదేశ్ సీఎం పెమా ఖండూ అభివర్ణించారు. చైనా మిలటరీ కంటే ఈ ఆనకట్టే భారత్‌కు అత్యంత ప్రమాదకరమని పెమా ఖండూ వ్యాఖ్యానించారు. అంతర్జాతీయ జల ఒప్పందంపై చైనా సంతకం చేసి ఉంటే ఈ డ్యాం వల్ల భారత్‌కు పెద్దగా సమస్య వచ్చేదికాదని పెమా ఖండూ తెలిపారు. ఎందుకంటే ఆ ఒప్పందం ప్రకారం బ్రహ్మపుత్ర జలాలను కొంతమేర తప్పనిసరిగా కిందకు వదలాల్సి వస్తుందన్నారు. అంతర్జాతీయ జల ఒప్పందంపై చైనా సంతకం చేయనందున వేసవికాలంలో బ్రహ్మపుత్ర జలాలను భారత్‌లోకి రాకుండా చైనా మళ్లించే అవకాశం ఉందన్నారు. తద్వారా అసోం, అరుణాచల్‌ప్రదేశ్ రాష్ట్రాల ప్రజలు తీవ్ర నీటి ఎద్దడిని ఎదుర్కోవాల్సి ఉంటుంది. వర్షాకాలంలో బ్రహ్మపుత్ర నదికి భారీగా వరద ఉంటుంది. ఒకేసారి పెద్దమొత్తంలో నీటిని విడుదల చేస్తే దిగువనున్న ప్రాంతాలు ముంపునకు గురవుతాయి. "చైనా ఎప్పుడు ఏం చేస్తుందో ఎవరికీ తెలియదు. ఆనకట్ట నిర్మించి వారు అకస్మాత్తుగా నీటిని విడుదల చేస్తే, మన మొత్తం సియాంగ్ బెల్ట్ నాశనం అవుతుంది. ముఖ్యంగా ఆది తెగ సహా ఆ తరహా సమూహాలు అక్కడ ఎక్కువగా నివాసం ఉంటారు. ఆది తెగ ఆస్తి, భూమి, ముఖ్యంగా మానవ జీవితం వినాశకరమైన ప్రభావాలను ఎదుర్కొంటాయి. అసోంలో కూడా బ్రహ్మపుత్ర నది వరద వల్ల భారీ నష్టం సంభవిస్తుంది."చైనా నిర్మిస్తున్న డ్యాం పూర్తైతే సియాంగ్, బ్రహ్మపుత్ర నదులు ఎండిపోయే ప్రమాదం ఉందని పెమా ఖండూ ఆందోళన వ్యక్తం చేశారు. భారత్ కూడా డ్యాం నిర్మాణం చేపడితే చైనా ఒక్కసారిగా నీటి ప్రవాహాన్ని కిందకి వదిలినా అదుపు చేసే వీలు ఉంటుందన్నారు. చైనా నిర్మిస్తున్న డ్యాంపై అరుణాచల్‌ప్రదేశ్‌లో ఉన్న ఆది తెగ వారికి అవగాహన కల్పిస్తున్నామన్నారు. అరుణాచల్‌లో కూడా ఓ ప్రాజెక్టును నిర్మించనున్నాం. దాని వల్ల మా నీటి అవసరాలను



దాని ద్వారా తీర్చుకునే అవకాశం ఉంటుంది. చైనా ఒక్కసారిగా నీటిని విడుదల చేసినా భారత్ నిర్మించే డ్యాం వల్ల ఆ వరదను నియంత్రించే అవకాశం దక్కుతుంది. చైనా నిర్మిస్తున్న ప్రాజెక్టు భారత్-చైనా సరిహద్దుకు కేవలం 30 కిలోమీటర్ల దూరంలోనే ఉంది. రక్షణ పరంగానూ భారత్‌కు దీనివల్ల సమస్యలు పొంచి ఉన్నాయి. యుద్ధ పరిస్థితులు తలెత్తితే ఈ ప్రాజెక్టులో నిల్వ చేసిన నీటిని చైనా వాటర్ బాంబ్‌గా ప్రయోగించే ప్రమాదం ఉంది.

# శ్రీవారి భక్తులకు గుడ్‌న్యూస్



మొదటిపేజీ తరువాయి

లేకుండా చర్యలు తీసుకుంటున్న దేవస్థానం, అన్నప్రసాదం విషయంలోనూ పలు జాగ్రత్తలు తీసుకుంటోంది. శ్రీవారి భక్తులకు రుచికరమైన, నాణ్యమైన అన్నప్రసాదం అందించేలా చర్యలు చేపడుతోంది. తాజాగా తిరుమల శ్రీవారి భక్తులకు ఇకపై రాత్రి వేళ కూడా అన్నప్రసాదంలో వడలు వడ్డించాలని నిర్ణయించింది. గత ఆదివారం నుంచి తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద కేంద్రంలో భక్తులకు ఉదయం నుంచి రాత్రి వరకూ అన్నప్రసాదంలో వడలు వడ్డించే కార్యక్రమం ప్రారంభమైంది. టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు ఆదివారం సాయంత్రం అన్నప్రసాదంలో వడలు వడ్డింపు కార్యక్రమం ప్రారంభించారు. అన్నప్రసాద భవనంలో స్వామివారి చిత్రపటం వద్ద వడలను ఉంచి పూజ నిర్వహించారు. ఆనంతరం భక్తులకు వడలు వడ్డించారు. డైలీ అంతమందికి: భక్తుల కోసం టీటీడీ ప్రస్తుతం రోజూ 70 వేల నుంచి 75 వడలను ప్రత్యేకంగా తయారు చేయిస్తోంది. శనగపప్పు, పచ్చిమిర్చి, అల్లం, కరివేపాకు, కొత్తిమీర వంటి పదార్థాలతో భక్తుల రుచికి అనుగుణంగా వడలు తయారు చేయిస్తోంది. తొలుత పైలెట్ ప్రాజెక్టుగా వడల వడ్డింపు కార్యక్రమం ప్రారంభించిన టీటీడీ భక్తుల నుంచి మంచి స్పందన రావటంతో మధ్యాహ్న భోజనం సమయంలో వీటిని వడ్డిస్తోంది. ఇప్పుడు రాత్రి కూడా వడలు వడ్డించాలని నిర్ణయించిన టీటీడీ జులై 6వ తేదీ నుంచి ఆ నిర్ణయం అమలు చేస్తోంది. ప్రతి రోజు ఉదయం 11 నుంచి రాత్రి 10 గంటల వరకు అన్నప్రసాదంలో భక్తులకు వడలు

# జగన్ కాన్వాయ్ నుంచి జారిపడ్డ వైసీపీ నేత

మొదటిపేజీ తరువాయి

చిత్తూరు జిల్లా బంగారుపాళ్యంలో వైసీపీ అధినేత వైఎస్ జగన్ పర్యటన తీవ్ర ఉద్రిక్తతకు, గందరగోళానికి దారితీసింది. వైసీపీ శ్రేణులు నిబంధనలను బేఖాతరు చేస్తూ భారీగా తరలిరావడంతో పలుచోట్ల తోపులాట జరిగింది. పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు పోలీసులు స్వల్పంగా లాఠీఛార్జ్ చేయాల్సి వచ్చింది. వివరాల్లోకి వెళితే, జగన్ పర్యటన సందర్భంగా రోడ్ షోకు ఎలాంటి అనుమతులు లేనప్పటికీ, వైసీపీ నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున వాహనాలతో ర్యాలీ నిర్వహించారు. షరతులను ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చిత్తూరు ఎస్పీ మణికంఠ ముందే హెచ్చరించినా వారు



లెక్కచేయలేదు. బెంగళూరు నుంచి అరగొండ ఫ్లైఓవర్ వద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్దకు జగన్ చేరుకోగానే గందరగోళం మొదలైంది. అక్కడ కేవలం 30 మందికే అనుమతి ఉండగా, వందలాది మంది ఒక్కసారిగా దూసుకురావడంతో తీవ్ర తోపులాట చోటుచేసుకుంది. ఈ క్రమంలో వైసీపీ నేత విజయానంద రెడ్డి కాన్వాయ్ వాహనం పైనుంచి జారిపడ్డారు. అనంతరం బంగారుపాళ్యం మార్కెట్ యార్డులో జగన్‌తో సమావేశమయ్యేందుకు 500 మందికి పోలీసులు అనుమతించారు. కానీ, జగన్ రాకముందే వేలాదిగా కార్యకర్తలు యార్డులోకి చొచ్చుకెళ్లడంతో అక్కడ కూడా ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ పరిణామాలపై తెలుగుదేశం పార్టీ నేతలు తీవ్రంగా స్పందించారు. ఇది రైతులను పరామర్శించే యాత్రలా కాకుండా, ఓ దండయాత్రలా ఉందని వారు విమర్శించారు. గతంలో సత్యసాయి, ప్రకాశం, పల్నాడు జిల్లాల్లో జరిగిన జగన్ పర్యటనల్లోనూ ఇలాంటి ఘటనలే పునరావృతం కావడం గమనార్హం.

# మంత్రులకు చంద్రబాబు వార్నింగ్

మొదటిపేజీ తరువాయి

పనితీరు మెరుగుపరుచుకోకపోతే పదవులు ఉండవంటూ తన కేబినెట్ సహచరులకు ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర స్థాయిలో హెచ్చరికలు జారీ ప్రస్తుత రాజకీయాలు కేవలం సబ్జెక్టు ఆధారంగా కాకుండా, ప్రచారాలపైనే ఎక్కువగా నడుస్తున్నాయని చంద్రబాబు అభిప్రాయం పనితీరు మెరుగుపరుచుకోకపోతే పదవులు ఉండవంటూ తన కేబినెట్ సహచరులకు ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర స్థాయిలో హెచ్చరికలు జారీ చేశారు. ప్రతిపక్షాలు చేసే దుష్ప్రచారాన్ని సమర్థంగా తిప్పికొట్టడంలో విఫలమైతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని స్పష్టం చేశారు. అమరావతిలో జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఆయన మంత్రుల పనితీరుపై కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుత రాజకీయాలు కేవలం సబ్జెక్టు ఆధారంగా కాకుండా, ప్రచారాలపైనే ఎక్కువగా నడుస్తున్నాయని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలో మంత్రులు అన్ని విషయాలపై సకాలంలో స్పందించాలని గట్టిగా సూచించారు. "విపక్షాల తప్పుడు ప్రచారాలను ఎప్పటికప్పుడే తిప్పికొట్టకపోతే ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుంది. మీరు సరిగా స్పందించకపోతే మీ స్థానంలో కొత్తవాళ్లు వస్తారు. ఇక మంత్రులు రోజులు లెక్కపెట్టుకోవాల్సి వస్తుంది" అని ఆయన హెచ్చరించారు. వైసీపీ నాయకులు మహిళల పట్ల కూడా అసభ్యంగా మాట్లాడుతున్నారని, వారి నిజ స్వరూపాన్ని ప్రజల ముందు ఉంచాల్సిన బాధ్యత మంత్రులపై ఉందని చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వానికి నష్టం కలిగించే ఏ చిన్న విషయాన్ని కూడా ఉపేక్షించవద్దని, ప్రజాక్షేత్రంలో వాస్తవాలను బలంగా వినిపించాలని ఆయన ఆదేశించారు.

**200 కంపెనీలకు మెయిళ్లు.. వైకాపా కుట్రలపై సీఎం చంద్రబాబు ఆగ్రహం**

ఏపీకి పెట్టుబడులు రాకుండా అడ్డుకునేందుకు వైకాపా చేస్తున్న కుట్రలపై సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ బ్రాండ్ ఇమేజ్ దెబ్బతీసేలా వివిధ సంస్థలకు మెయిళ్లు పెట్టడాన్ని సీఎం



తీవ్రంగా పరిగణించారు. పెట్టుబడులను అడ్డుకునేందుకు వైకాపా చేస్తున్న కుట్రలను మంత్రివర్గ సమావేశంలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రస్తావించారు. ఏపీఎండీసీ బాండ్లలో పెట్టుబడులు పెట్టొద్దని 200 కంపెనీలకు ఈ-మెయిళ్లు పెట్టారని తెలిపారు. వైకాపా కుట్రలపై విచారణకు ఆదేశిస్తామని మంత్రివర్గ సమావేశంలో సీఎం చంద్రబాబు ప్రకటించారు.

# మైనింగ్ ప్రాంతాల అభివృద్ధిలో కీలక పాత్ర కలెక్టర్లదే



మొదటిపేజీ తరువాయి

మైనింగ్ ప్రాంతాల అభివృద్ధిలో కీలక పాత్ర కలెక్టర్లదేనని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఉద్ఘాటించారు. డిస్టిక్ మినరల్ ఫౌండేషన్ స్థాపించి పదేళ్లు అయ్యిందని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ తీసుకున్న చర్యల ద్వారా మైనింగ్ ప్రక్రియ మొత్తం పారదర్శకంగా జరుగుతోందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. మైనింగ్ ద్వారా వచ్చే ప్రతి పైసకు అకౌంటబిలిటీ ఉంటుందని ఉద్ఘాటించారు. గతంలో ఇల్లీగల్ మైనింగ్ జరిగేదని విమర్శించారు. ఢిల్లీలో డిస్టిక్ మినరల్ ఫౌండేషన్ వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి హాజరయ్యారు. ఈ వర్క్‌షాప్‌లో దేశవ్యాప్తంగా గనులు ఉన్న జిల్లాల కలెక్టర్లు, ఆయా రాష్ట్రాల గనుల శాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. మైనింగ్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదాయం పెరుగుతోందని చెప్పుకొచ్చారు. మైనింగ్ మంత్రిత్వ శాఖ ద్వారా డిస్టిక్ మినరల్ ఫౌండేషన్ ఏర్పాటు చేశామని వెల్లడించారు. డిస్టిక్ మినరల్ ఫౌండేషన్‌కు వచ్చే ఫండ్ మైనింగ్ ప్రభావిత ప్రాంతాల్లో అభివృద్ధి కోసం ఉపయోగిస్తామని వివరించారు. డిస్టిక్ మైనింగ్ ఫౌండేషన్‌కు కలెక్టర్లు ఛైర్మన్లుగా వ్యవహరిస్తారని తెలిపారు కిషన్‌రెడ్డి. మూడు రోజుల క్రితం వరకు తెలంగాణలో కూడా మంత్రులే డిస్టిక్ మైనింగ్ ఫౌండేషన్‌కు ఛైర్మన్లుగా ఉండేవారని కిషన్‌రెడ్డి గుర్తుచేశారు. తెలంగాణ ప్రభుత్వం డిస్టిక్ మైనింగ్ ఫౌండేషన్‌కు కలెక్టర్లను ఛైర్మన్లుగా నియమిస్తూ ఆదేశాలు ఇచ్చిందని తెలిపారు. డీఎంఎఫ్‌లో ఎమ్మెల్యేలు, ఎంపీలు భాగస్వాములుగా ఉంటారని స్పష్టం చేశారు. మైనింగ్ ప్రాంతాల అభివృద్ధిలో కీలక పాత్ర కలెక్టర్లదేనని ఉద్ఘాటించారు. డిస్టిక్ మినరల్ ఫౌండేషన్ స్థాపించి పదేళ్లు అయ్యిందని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

# సంపాదకీయం

## రాష్ట్రానికి విదేశీ విమాన సర్వీసులు ఏవీ

రాష్ట్రం విడిపోయి పదకొండేళ్ళు అవుతున్నా గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయానికి గాని, ఎప్పుడో అంతర్జాతీయ హెూదా ఉన్న విశాఖపట్నం విమానాశ్రయానికి గాని, తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయానికి గాని కనీసం ఒక్క డైలీ ఇంటర్నేషనల్ ఫ్లైట్ సర్వీస్ తెచ్చుకోలేకపోయాం. రాష్ట్ర రాజధానికి ముఖద్వారంగా ఉండాల్సిన విజయవాడ ఎయిర్‌పోర్ట్‌కి ఒకే ఒక్క అంతర్జాతీయ విమానం, అది కూడా వారానికి రెండు సార్లు మాత్రమే వస్తుంది. అది కూడా ఎప్పుడు లేట్ అవుతుందో, ఎప్పుడు కేన్సిల్ అవుతుందో తెలియని పరిస్థితి. 2003 వరకు మన దేశంలో ప్రైవేట్ ఎయిర్‌లైన్స్ అంతర్జాతీయ విమాన సర్వీసులు నడపటానికి పర్మిషన్ లేదు. దేశీయంగా మాత్రమే ఎయిర్ సహారా, ఎయిర్ డెక్కన్, జెట్ ఎయిర్‌వేస్ సర్వీసులు నడిపేవి. కేవలం ఎయిర్ ఇండియా, ఇంకా ఇతర దేశాల విమానాలు మాత్రమే అంతర్జాతీయ సర్వీసులు నడిపేవి. ఆ సమయంలో ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడు హైదరాబాద్‌కి ఎమిరేట్స్ ఫ్లైట్ రప్పించడానికి భగీరథ ప్రయత్నమే చేశారు. 2001లో చంద్రబాబు ఆదేశాలతో దుబాయ్‌లో ప్రముఖ పారిశ్రామికవేత్త దివంగత కోనేరు రాజేంద్ర ప్రసాద్ అక్కడి ఎమిరేట్స్‌కి ఇక్కడ ఎన్డీఏ ప్రభుత్వానికి సమన్వయకర్తగా వ్యవహరించి మూడు నెలల పాటు ఢిల్లీలో మకాం వేసి రోజుకి మూడు సర్వీసుల ఎమిరేట్స్ ఫ్లైట్‌ను హైదరాబాద్‌కి తెచ్చారు. ఇది ఆయన నాతో స్వయంగా చెప్పిన మాట. "కానీ క్రెడిట్ చంద్రబాబుదే!" అని ఆయనే చెప్పారు. జూలై 2, 2001న మొట్టమొదటి ఎమిరేట్స్ ఫ్లైట్ హైదరాబాద్‌లో దిగింది. ఆ తర్వాత ఎన్డీఏ ప్రభుత్వం 'ఓపెన్ స్కై' పాలసీ తీసుకు వచ్చాక 2004 నుండే 'ఇండిగో', 'జెట్', 'స్పైస్ జెట్' లాంటి ప్రైవేట్ ఎయిర్‌లైన్స్ బయట దేశాలకి నేరుగా విమానాలు నడుపుతున్నాయి. ఇప్పుడు హైదరాబాద్ నుంచి సగటున రోజుకి 2500 మంది కేవలం దుబాయ్ ఫ్లైట్స్ లోనే ట్రావెల్ చేస్తారు. అందులో సగం ఆంధ్రా, రాయలసీమ వాళ్ళే. వీళ్ళంతా కేవలం గల్ఫ్ వరకూ మాత్రమే ప్రయాణించేవారు కాదు, అక్కడి నుండి అమెరికా, ఐరోపా దేశాలకి కనెక్టింగ్ ఫ్లైట్స్‌లో వెళ్ళేవారు కూడా ఉంటారు. 'ఓపెన్ స్కై' పాలసీ లేని రోజుల్లోనే బేగంపేటకు వంటి చిన్న ఎయిర్‌పోర్టుకు మూడు నెలల్లోనే వేరే దేశం ఎయిర్‌లైన్స్ నుంచి విమాన సర్వీసులను రప్పించగలిగిన చంద్రబాబు తలచుకుంటే విజయవాడ ఎయిర్‌పోర్టుకూ విమాన సర్వీసులు సాధించగలరు. 2014లో గెలిచిన కొద్ది కాలంలోనే విజయవాడ ఎయిర్‌పోర్ట్‌కి అంతర్జాతీయ హెూదా తీసుకొచ్చి, సింగపూర్‌కి ఫ్లైట్ సాధించారు. పాత టెర్మినల్ పక్కనే కొత్త టెర్మినల్ వెంటనే నిర్మించారు. రన్‌వేని పెద్ద విమానాలు దిగేందుకు వీలుగా విస్తరించారు. వెంటనే మరో పెద్ద ఇంటిగ్రేటెడ్ టెర్మినల్‌కి శంకుస్థాపన చేశారు. కానీ ఆ నిర్మాణం మందకొడిగా సాగుతోంది. తరువాత వచ్చిన ప్రభుత్వం ఉన్న ఒక్క సింగపూర్ సర్వీస్‌ని రద్దు చేసింది. పైగా నూతన ఇంటిగ్రేటెడ్ టెర్మినల్ విషయంలో కూడా పట్టనట్లుగా వ్యవహరించింది. ఇప్పుడు కేవలం ఒక ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ ఫ్లైట్ మాత్రం వారానికి రెండు సార్లు విజయవాడ నుండి షార్జాకి వెళుతోంది. ఈ సర్వీసు కూడా షార్జా వరకే పరిమితం, అక్కడి నుండి ఎటువంటి కనెక్టింగ్ ఫ్లైట్ ఉండదు. ఇప్పుడు ప్రభుత్వం వచ్చి ఏడాది దాటింది, విమానయాన శాఖ మంత్రిగా సొంత పార్టీ ఎంపీ రామ్మోహన్ నాయుడు ఉన్నారు. భోగాపురం ఎయిర్‌పోర్ట్ మీద అమితమైన శ్రద్ధతో త్వరితగతిన నిర్మాణం అయ్యేలా పర్యవేక్షిస్తున్నారు. మంచిదే. కానీ రాష్ట్ర రాజధానికి అవసరమైన అత్యంత కీలకమైన విజయవాడ ఎయిర్పోర్ట్‌కి అంతర్జాతీయ సర్వీసులు తీసుకురావటం మీద మాత్రం అంత ఫోకస్ చేస్తున్నట్లు కనిపించటం లేదు. ఎప్పుడో పూర్తయ్యే ఇంటిగ్రేటెడ్ టెర్మినల్ కోసం చూడకుండా ఉన్న వనరులతోనే అంతర్జాతీయ విమాన సర్వీసులు ప్రారంభించే అవకాశం ఉన్నా ఆ దిశగా ప్రయత్నాలు సాగటం లేదు. ఇటీవల ఎమిరేట్స్ ప్రతినిధులు వచ్చి నూతన టెర్మినల్‌నూ, రన్‌వేనూ సర్వే చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. కాని ఎమిరేట్స్ లాంటి పెద్ద సర్వీసులు అంత సులువుగా కొత్త సర్వీసులు ప్రారంభించవు. ఇప్పుడు వాళ్ళ దగ్గర ఉన్నవన్నీ బోయింగ్ 777 విమానాలే. అందులో 350%-%400 మంది సీటింగ్ కెపాసిటీ ఉంటుంది. వయబిలిటి చూసుకున్నా అంత సులువుగా రావటం కష్టమే. ఇండిగో, స్పైస్ జెట్ విస్తారంగా నడిపే 180 సీట్ల విమానాలు ఇప్పుడు విజయవాడలో ఉన్న సౌకర్యాలతో దేశీయ స్థానాలకి నడుస్తున్నాయి. ఎప్పుడో పూర్తయ్యే ఇంటిగ్రేటెడ్ టెర్మినల్ కోసం ఎదురు చూడకుండా, ఆ తర్వాత మరెప్పుడో వచ్చే ఎమిరేట్స్ విమాన సర్వీసు కోసం ఎదురు చూడకుండా ఏదైనా ప్రైవేట్ సంస్థ విమానాలు ముందుగా గల్ఫ్ దేశాలకి నడిపితే వెంటనే మనకి అంతర్జాతీయ కనెక్టివిటీ వస్తుంది. ప్రస్తుతం ఉన్న వనరులతో ముందు సర్వీసులని ప్రారంభించి కనెక్టివిటీ సాధిస్తే, దానికి సమాంతరంగా ఇంటిగ్రేటెడ్ టెర్మినల్‌ని పూర్తి చేసుకుంటూ భవిష్యత్తులో పెద్ద విమాన సర్వీసులను ప్రారంభించవచ్చు.

## రంగారెడ్డి ఘోర విషాదం



ఆసియాలోనే అతి పెద్ద పారిశ్రామికవాడ పాశమైలారంలో ఊహకందని ఘోర విషాద ఘటన చోటు చేసుకుంది. సోమవారం అక్కడి సిగాచి ఫార్మాస్యూటికల్ పరిశ్రమలోని రియాక్టర్ పేలి, క్షణాల్లో మంటలు వ్యాపించి పెద్ద సంఖ్యలో కార్మికులూ, ఉద్యోగులూ మరణించటం అందరినీ కలచివేసింది. పేలుడు సమయంలో వంద మందికి పైగా పనిచేస్తుండటం, కొద్దిమంది మాత్రమే సురక్షితంగా తప్పించుకోగలగటం, పలువురి ఆచూకీ లేకపోవటం గమనిస్తే కీడు శంకించాల్సి వస్తోంది. మొదట్లో 13 మంది మరణించినట్టు వెల్లడైనా గంటలు గడుస్తున్నకొద్దీ మృతుల సంఖ్య పెరుగుతోంది. పేలుడు ధాటికి సెకన్ల వ్యవధిలో కుప్పకూలిన రెండు మూడంతస్తుల భవనాలకు సంబంధించిన శిథిలాల తొలగింపు ప్రక్రియ కొనసాగుతుండటంతో ఇంతవరకూ 45 మంది మరణించారని ప్రకటించినా ఈ సంఖ్య మరింత పెరగవచ్చున్నది సహాయ కార్యక్రమాల్లో పాల్గొంటున్నవారి అంచనా. శిథిలాల కింద కొందరైనా సజీవంగా ఉండొచ్చని చెబుతున్నారు. శరీరాలు ఛిద్రమై చాలా మృతదేహాలు గుర్తుపట్టడానికి వీల్లేనంతగా మారటం ప్రమాద తీవ్రతను తెలియజేస్తోంది. డీఎన్ఏ పరీక్షలు జరిగితే తప్ప మరణించినవారిని నిర్ధారించటం సాధ్యం కాదంటున్నారు. ఈ ఫ్యాక్టరీలో రెండు తెలుగు రాష్ట్రాల వారితో పాటు బెంగాల్, ఒడిశా, జార?ండ్, బిహార్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలవారు కూడా పనిచేస్తున్నారు. భారీ యెత్తున పరిశ్రమలు రావాలని, యువతకు ముమ్మరంగా ఉద్యోగావకాశాలు లభించాలని పాలకులు ఉవ్విళ్లూరుతున్నారు. మాకు ఏ రాష్ట్రమూ పోటీకాదు... ప్రపంచ దేశాలతోనే మా పోటీ అంటూ ఉత్సాహం ప్రదర్శిస్తున్నారు. మంచిదే. పరిశ్రమలు వస్తే, ఉత్పాదకత పెరిగితే, వేలాది మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తే కొనుగోలు శక్తి పెరుగుతుంది. వృద్ధి రేటు పైపైకి ఎగబాకుతుంది. రాష్ట్రం సంపద్వంతం అవుతుంది. కానీ ఇదే స్థాయిలో భద్రతా ప్రమాణాలపై దృష్టి పెడుతున్నారా? ఆ అంశంలో దృష్టి కేంద్రీకరించే విభాగాలు చిత్తశుద్ధితో పనిచేస్తున్నాయా? వాటిపై సరైన పర్యవేక్షణ ఉంటున్నదా? అసలు ఆ విభాగాల్లో తగినంత మంది సిబ్బంది ఉంటున్నారా? వీటన్నిటికీ లేదన్న సమాధానమే వస్తోంది. ఒక్క హైదరాబాద్, సంగారెడ్డి, మేడ్చల్, రంగారెడ్డి జిల్లాల పరిధిలో ఉన్న పరిశ్రమల్లోనే గత అయిదేళ్లలో వేయికి పైగా ప్రమాదాలు సంభవించాయని గణాంకాలు చెబుతున్నాయి. అంటే ఏటా సగటున 200 ప్రమాదాలు! ఈ ప్రమాదాల్లో 1,500 మంది ప్రాణాలు కోల్పోయారని అంటున్నారు. గత 30 నెలల్లోనే 10 భారీ ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. వీటిల్లో అధిక భాగం పాశమైలారం, పటాన్‌చెరు ప్రాంతాల్లో జరగటం గమనించదగ్గ అంశం. ఈ ప్రమాదాల్లో ఆస్తి నష్టం గురించి చెప్పనవసరం లేదు. అధునాతన సాంకేతికతలు అభివృద్ధి చెందుతున్నాయి. వంద మంది చేసే పనిని అంతకన్నా చాలా తక్కువ వ్యవధిలో పది మంది సునాయాసంగా చేయగలిగేంతగా యాంత్రీకరణ జరిగింది. యాజమాన్యాలకు లాభాలు కూడా ఆ స్థాయిలోనే వస్తున్నాయి. కానీ సగటు కార్మికుడి భద్రత మాత్రం గాల్లో దీపంగా మారుతోంది. అయినా ఈ ఫ్యాక్టరీల్లో భద్రత భేషుగ్గా ఉందంటూ ధ్రువీకరణ పత్రాలు వస్తున్నాయి. సిగాచికి భద్రతా ప్రమాణాల్లో, వృత్తిగత ఆరోగ్య అంశాల్లో ఐఎస్ఓ సర్టిఫికెట్ కూడా వచ్చింది. అలాంటి చోట ప్రమాదం జరిగిందంటే ఎవర్ని నిందించాలి? విఖ్యాత శాస్త్రవేత్త ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ మనిషి తన పట్లా, తన భద్రత పట్లా పట్టింపుతో ఉండటమే సకల సాంకేతికతల పరమార్థం కావాలని ఆకాంక్షించారు. కానీ లాభాల వేటలో ఇవేమీ పట్టడం లేదని ప్రమాదాల పరంపర చెబుతోంది. తరచుగా చోటు చేసుకుంటున్న చాలా పేలుళ్లు డ్రయ్యర్లు, రియాక్టర్లకు సంబంధించినవే కావటం గమనించదగ్గది. ఇప్పుడు ప్రమాదం జరిగిన సిగాచిలో గత డిసెంబర్‌లో తనిఖీలు నిర్వహించి, భద్రతా ప్రమాణాలు బాగున్నాయని అధికార గణం తేల్చింది. అదే చోట ఇప్పుడు ఇంత పెద్ద ప్రమాదం చోటుచేసుకున్నదంటే ఆ తనిఖీలు ప్రామాణికంగా లేవన్న సందేహం కలుగుతుంది. జరిగే ప్రమాదాలపై వెంటవెంటనే దర్యాప్తు, నిపుణుల ద్వారా అందుకు దారితీసిన లోటుపాట్ల నిర్ధారణ, బాధ్యుల్ని త్వరగా శిక్షించటం వంటివి జరిగితే తప్ప ఈ ప్రమాదాలు ఆగేలా కనబడటం లేదు. ఫ్యాక్టరీ యాజమాన్యాలతో మాట్లాడతారు సరే... అక్కడి కార్మికులనడిగి ప్రాణాంతక సమస్యలేమిటో తెలుసుకోవద్దా? తనిఖీలకెళ్లే అధికారుల జవాబుదారీతనాన్ని తేల్చి, ప్రమాదం జరిగిన పక్షంలో యాజమాన్యాలతోపాటు వారిని కూడా బాధ్యుల్ని చేసేలా చట్ట సవరణ జరిగితేనే, భారీ జరిమానాలు విధిస్తేనే పరిస్థితులు మెరుగుపడతాయి. తెలంగాణలో దాదాపు 22,000 ఫ్యాక్టరీలుండగా వీటిల్లో 8 లక్షల మందికి పైగా పని చేస్తున్నారు. ఈ ఫ్యాక్టరీల్లో అత్యంత ప్రమాదకరమైనవి చాలానే ఉన్నాయి. వీటన్నిటిలో సగటు కార్మికుడి శ్రేయస్సుపై యాజమాన్యాలు దృష్టి పెట్టడం లేదని తరచు ఆరోపణలొస్తున్నాయి. ఈ ఏడాది ఇప్పటికే 163 ప్రమాదాలు జరిగాయని గణాంకాలు చెబుతున్నాయి. ప్రమాదకరమైన ప్రక్రియల్లో పాలుపంచుకుంటున్న వారికి ఎక్కడెక్కడ ఎలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయో, ఏం చేస్తే వాటి నివారణ సాధ్యమయ్యేదో చెప్పే నిరంతర శిక్షణ జరుగుతోందా? ఆ రంగంలో జరిగే మార్పులపై కార్మికులకు అవగాహన కల్పిస్తున్నారా? భద్రత ఆడిట్ మాటేమిటి? లాభార్జన తప్ప దేనిపైనా శ్రద్ధలేని యాజమాన్యాలు కార్మికుల ప్రాణాలతో, ఆ ప్రాంత ప్రజల ప్రాణాలతో, పర్యావరణంతో చెలగాటం ఆడుతున్నట్టే. కఠిన చర్యలకు ఉపక్రమిస్తే తప్ప ఇలాంటివారు దారికి రారు.

## అభివృద్ధినే ప్రజలు ఇష్టపడుతారు



'ఇదే కాళేశ్వరం ప్రాజెక్టు మరో దేశంలో నిర్మిస్తే ప్రజలు జేజేలు కొట్టేవారు. కానీ, ఇంతటి బహుళార్థక ప్రాజెక్టు ఇక్కడ నిర్మిస్తే, ఇక్కడ కూలేశ్వరం అంటూ ఎగతాళి చేస్తూ మాట్లాడుతున్నారు' అంటూ ఆవేదన వ్యక్తం చేసిన కేటీఆర్ మాటల్లో నిజమున్నది. అభివృద్ధి అనేది నిత్య నూతనం. ప్రభుత్వాలు మారుతుంటాయి. నాయకులూ మారుతారు. వ్యవస్థ శాశ్వతం కాబట్టి ప్రజలకు శాశ్వతకాలం ఉండే అభివృద్ధిని చూపించినప్పుడు తప్పకుండా ఆ ప్రభుత్వానికి పట్టం కడతారు. శాశ్వతమైన అభివృద్ధి అంటే రవాణా రంగానికి సంబంధించిన రోడ్లు, హైవేలు, విమానాశ్రయాలు, ఓడరేవులు, రైల్వే స్టేషన్లు, దవాఖానలు, ప్రభుత్వ భవనాలు, పాఠశాలలతో పాటుగా ప్రజలకు అవసరమైన నీరు, విద్యుత్తు మొదలైనవి. ఆసియా ఖండంలోని దేశాలు చైనా, జపాన్, సింగపూర్‌లో జరిగిన అభివృద్ధి గురించి మనం గొప్పగా చెప్పుకొంటాం. ఆసియా ఖండంలోనే ఉన్న పాక్, బంగ్లాదేశ్, నేపాల్, మయన్మార్ గురించి కూడా మాట్లాడుకుంటూ ఛీ ఛీ అంటుంటాం. ఎందుకు ఇలా అంటే చైనా, జపాన్, సింగపూర్ లాంటి దేశాల్లో అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తారు. 143 కోట్ల జనాభా ఉన్న చైనా 17.79 లక్షల కోట్ల జీడీపీతో ప్రపంచంలోనే అగ్రస్థానంలో ఉన్నది. ఇండియా జీడీపీ 3.57 లక్షల కోట్లు మాత్రమే. చైనాలో మౌలిక సదుపాయాలైన నిర్మాణ ప్రాజెక్టులు అనేకం ఉంటాయి. ప్రజలకు ఉపయోగపడే విశాలమైన రోడ్లు, వంతెనలు, గంటకు 500 కిలోమీటర్ల వేగంతో నడిచే బుల్లెట్ రైళ్లు, ఆధునిక రీతిలో నిర్మించిన విమానాశ్రయాలు, పెద్ద పెద్ద ఓడరేవులతో ప్రపంచాన్ని శాసించే దిశగా చైనా పరుగులు పెడుతున్నది. మేడ్ ఇన్ చైనా ఉత్పత్తులతో గుండుసూది మొదలు ప్రపంచ జనావళికి అవసరమైన అన్నిరకాల ఉత్పత్తులను చేస్తూ ప్రపంచ దేశాలకు ఎగుమతులు చేస్తున్నది. ఈ రోజు అమెరికాను శాసించే దిశగా చైనా ఉన్నది. కారణం 'నా దేశం.. నా దేశాభివృద్ధి..' అనే భావన అక్కడి ప్రజల్లో నాటుకొని ఉన్నది. రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో అణుబాంబుల దాడుల్లో హిరోషిమా, నాగసాకి పట్టణాలు ధ్వంసమైనా నిలదొక్కుకొని ప్రపంచ ఎలక్ట్రానిక్ రంగంలో జపాన్ అగ్రభాగంలో ఉన్నది. జపాన్‌లో తయారవుతున్న సోని, పానాసోనిక్, తోషిభా, షార్ప్ టీవీలు, ల్యాప్‌టాప్‌లు ప్రపంచం మొత్తం వాడుతున్నారు. కాసియో ఎలక్ట్రానిక్ చేతి గడియారాలు ఈ రోజుల్లో ఫ్యాషన్. కెనాన్ జిరాక్స్ మిషన్ లేని నగరం లేదు. ప్రజలు వాడే కెమెరాలు, వాషింగ్ మెషిన్లు, రిఫ్రిజిరేటర్లు, ఎయిర్ కండిషనర్లలో ఎక్కువ భాగం జపాన్ ఉత్పత్తులే. ప్రజలు వాడే ఎలక్ట్రానిక్ ఉత్పత్తులు బ్యాటరీలు, ఛార్జర్లు కూడా జపాన్ దేశం తయారు చేసినవే. కారణం నా దేశం%ౌ% నా దేశాభివృద్ధి. ఇక సింగపూర్ అభివృద్ధి అందరికీ తెలిసిందే. చిన్న దేశమైనా అక్కడి ప్రజల క్రమశిక్షణకు ప్రపంచ దేశాలే అబ్బురపడుతాయి. పైన చెప్పిన ఈ మూడు దేశాల్లో ప్రజలు అభివృద్ధికే పట్టం కడుతారు. తమ దేశం గురించిన ఆలోచనలే చేస్తారు. అక్కడ కూడా ప్రభుత్వాలు మారినా ప్రజల ఆలోచనలు అభివృద్ధి వైపే ఉంటాయి. కాబట్టి కొత్త ప్రభుత్వాలు వచ్చి రావడంతోనే గత ప్రభుత్వాలు చేసిన పనులపై విచారణలు చేస్తూ, కమిటీలు వేస్తూ, కాలయాపన చేస్తూ కల్లబొల్లి మాటలు మాట్లాడవు. ఇక్కడ అభివృద్ధి గురించి మాట్లాడితే కేసీఆర్ ప్రభుత్వం గత పదేండ్ల కాలంలో హైదరాబాద్‌లో నిర్మించిన ఫ్లైఓవర్లు, రోడ్లు, వంతెనలు, ఐటీ హబ్స్, అండర్‌పాస్‌లు చూసి నగరంలోని అన్ని సీట్లలో బీఆర్ఎస్‌ను గెలిపించారు. ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌గా పేరొందిన గచ్చిబౌలి, నానక్‌రాంగూడ, ఖాజాగూడ, కోకాపేటలోని ఆకాశ హర్మ్యాలు విదేశీ నగరాలకు తీసిపోవు. ఇక్కడున్న అనేక ఐటీ పార్కులు, షాపింగ్ సెంటర్లు, దవాఖానలు, పాఠశాలలు అన్నీ బీఆర్ఎస్ హయాంలో నిర్మితమైనవే. లక్షల మంది ఐటీ ఉద్యోగులు ఈ ప్రాంతాల్లోనే పనిచేస్తున్నారు. బీఆర్ఎస్ హయాంలో వచ్చిన అనేక ఐటీ పరిశ్రమల్లో వేలమంది పనిచేస్తున్నారు. ప్రత్యక్షంగా, పరోక్షంగా ఈ ప్రాంతంలో కొన్ని వేల కుటుంబాలు బతుకుతున్నాయి. ఇక గ్రామీణాభివృద్ధికి వస్తే బీఆర్ఎస్ హయాంలో గ్రామ పంచాయతీలు, మండలాలు, మున్సిపాలిటీలు, జిల్లాల సంఖ్య పెరిగి పట్టణీకరణ విస్తృత స్థాయిలో పెరిగిపోయింది. ప్రజల కొనుగోలు శక్తి విపరీతంగా పెరిగింది. మిషన్ కాకతీయ, కాళేశ్వరం లాంటి ప్రాజెక్టులతో భూగర్భ జలాలు పెరిగి వ్యవసాయం అందనంత స్థాయిలో అభివృద్ధి చెందింది. భూముల ధరలు వంద శాతం పెరిగాయి. కారణం.. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను కాపాడుకోవాలి. తెలంగాణ ప్రజల బాగు చూడాలనేది కేసీఆర్ ఆశయం. ఆ ఆశయ సాధనలోనే ఆయన అనేక ప్రాజెక్టులకు రూపకల్పన చేశారు. అమలుచేశారు. డబ్బులు లేవని ఆయనెప్పుడూ ప్రజల ముందు మొర పెట్టుకోలేదు. మాటల గారడీలో ప్రజలు ఇంకా ఏదో మహాద్భుతాన్ని ఊహించుకొని ప్రస్తుత ప్రభుత్వానికి ఓటేస్తే గత ఏడాదిన్నరగా ఒక్క పరిశ్రమ, ఒక్క శాశ్వతమైన ప్రాజెక్టు లేదు. తాత్కాలిక పథకాల కన్నా శాశ్వత పథకాలను ప్రజలు ఇష్టపడుతారు. నాటి కాంగ్రెస్, టీడీపీకి పూర్తి భిన్నంగా ఆలోచించి రూపొందించిన పథకాలను బీఆర్ఎస్ ప్రభుత్వం అమలుచేసింది. ప్రజలు తాము ఏమి కోల్పోయామో ఇప్పుడు ఆలోచిస్తున్నారు. నాటి తెలంగాణను, నేటి తెలంగాణతో పోల్చి చూసుకుంటున్నారు.

## పెరుగుతున్న పనిగంటల మోతలు..



దేశంలో పనిగంటల మోతలు మరోసారి వినిపిస్తున్నాయి.. కారణం ఈసారి వేటు సంఘటిత రంగ కార్మికులపైన పడనుండడమే.. సులభతర వాణిజ్య విధానం పేరిట ఇప్పటికే కార్మిక చట్టాల అమలు తనిఖీ నీరుగార్చి, కార్మిక చట్టాలను క్రోడీకరించి, కేంద్ర ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల వలె ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కూడా పారిశ్రామిక కార్మికుల పనిగంటలు పొడిగించే దిశగా పావులు కదపాలని ఆలోచిస్తున్నట్టు తెలుస్తోంది.

ఎంత పెద్ద ఆర్థిక వ్యవస్థ అయితేనేం..? ఆదాయ అసమానతలు ఉన్నప్పుడు

ప్రస్తుతం అమలులో ఉన్న కర్మాగారాల చట్టం ప్రకారం, కార్మికుడిని రోజుకి 9 గంటలు, వారానికి 48 గంటల కంటే ఎక్కువ పని చేయించరాదు. ఏ రోజైనా 9 గంటల కంటే అధికంగా పని చేయిస్తే, అధిక వేతనం చెల్లించాలి. అలా చేసినా రెండు గంటలకి మించి పని చేయించరాదు. అంతేకాదు.. మూడు నెలలలో అధిక పనిగంటలు 75 దాటరాదు. ఈ 12 గంటల కాలవ్యవధిలో ఐదు గంటల తర్వాత కనీసం అరగంట విరామం ఇవ్వాలి..

గాల్లో దీపాలుగా.. కార్మికుల ప్రాణాలు

### ఏకధాటిగా ఆరు గంటల పని..

ఇప్పుడు వచ్చిన ఉపద్రవమేమంటే, యాజమాన్యానికీ, కార్మికుడికీ అంగీకారమైతే, ఒక రోజులో 10 గంటలు, అందులో ఏకధాటిగా 6 గంటలు పని చేయించవచ్చు. అధిక పని గంటలు 144 వరకూ ఉండవచ్చు.. దీనికి వ్యతిరేకంగా కొన్ని కార్మిక సంఘాలు నిరసన ప్రదర్శనలు చేస్తున్నాయి. సంఘటిత రంగంలో నేరుగా యాజమాన్యం నియమించిన కార్మికులతో పాటు కాంట్రాక్టర్స్ లేదా పొరుగు సేవల ద్వారా నియమితులైన కార్మికులుంటారు.. వీరికి కార్మిక సంఘాలు వేరు.. ఇక అసంఘటిత, ఇన్ ఫార్మల్ రంగాలు వేరే ఉన్నాయి.. వీరికి ఉన్న కార్మిక సంఘాలే కొన్ని అవీ నామమాత్రం.. వీరంతా అధిక వేతనం ఊసే లేకుండా రోజుకీ 10 నుండి 12 గంటల వరకు పనిచేస్తున్నారు. ఇంకా చట్ట రూపం దాల్చని సవరణలను వ్యతిరేకిస్తున్న కార్మిక ఉద్యమాలు ఫలవంతం కావడం సందేహమే..

ఎన్నికల కమిషన్ హడావిడి.. అనుమానాస్పదమే!

### పనిచేయకపోయినా.. చందా చెల్లించాల్సిందే!

ప్రభుత్వ రంగ సంస్థల యాజమాన్యాలను కార్మిక సంఘాలు శాసించగలగడం గత చరిత్ర.. 1992-95 సంవత్సరాలలో పశ్చిమ బెంగాల్ ప్రాంత కార్మిక రాజ్య బీమా సంస్థ సంయుక్త నిర్దేశకుడుగా కలకత్తాలో పని చేసాను. కలకత్తా ఎలక్ట్రిక్ సప్లై కార్పొరేషన్ అధికారి ఒకరు "ఓవర్ టైం వేతనాలపైన చందా కడుతూనే ఉన్నాం. కానీ ఓవర్ టైం చేయకుండా చెల్లించిన జీతాల పైన కూడా చందా చెల్లించమంటున్నారు. ఇంత అన్యాయమా?" అని నిల దీసారు. నాకేమీ అర్థం కాలేదు. ఆయనే ముడి విప్పారు.. సంస్థలో గుర్తింపబడిన కార్మిక సంఘంతో యాజమాన్యం ఒక ఒప్పందం చేసుకుంది. దాని ప్రకారం నెలకు కొన్ని గంటలు (ఎన్నో గుర్తులేదు) అధిక పని గంటలు పని చేయించాలి. అలా కుదరకపోయినా, పని చేయకపోయినా మిగిలిన గంటలకి అధిక వేతనం చెల్లించాలి. ఎందుకంటే కా.రా.బి. చట్టం ప్రకారం జీతంతో పాటు, కార్మిక సంఘంతో చేసుకున్న ఒప్పందం ప్రకారం చేసిన ఇతర నగదు చెల్లింపులు కూడా "వేతనం"గానే పరిగణించబడతాయి.

విద్యాసంస్థల బంద్‌లు.. ఎవరి ప్రయోజనాల కోసం?

### కార్మిక సంఘాలను కలుపుకుపోతేనే..

గత రెండు దశాబ్దాలకు పైగా క్రమంగా కార్మిక సంఘాలు బలహీనపడడం వాస్తవం. ఇందుకు ముఖ్యకారణం రాజకీయ పక్షాల బి.టీంగా కార్మిక సంఘాలు వ్యవహరించడం. నూతనంగా, ఒక ప్రాంతీయ రాజకీయ పక్షం ఏర్పడినా వారికి విధేయంగా కార్మిక సంఘం అవ తరించడం. ఫలితంగా చీలిక పేలికలైన కార్మిక ఉద్యమం. ఇంకొక ముఖ్య పరిణామం సామ్యవాదం ధ్యేయమని మన రాజ్యాంగం ప్రకటించినా, ఆచరణలో రాష్ట్రాలు, కేంద్రం కూడా సంక్షేమ పెట్టు బడిదారీ మార్గం పట్టడం. ఈ విషయంలో కర్ణాటక, తమిళనాడు ప్రభుత్వాలు కార్మికుల ఐక్యపోరాటంతో వాటిని అమలు చేయకుండా వెనక్కి తగ్గాయి. ఐతే, కర్ణా టకలో కాంగ్రెస్, తమిళనాడులో డీఎంకే ప్రభుత్వాలున్నాయి.. కానీ ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నది డబుల్ ఇంజన్ సర్కార్. ఇంకా చట్ట రూపం దాల్చని సవరణలను వ్యతిరేకిస్తున్న కార్మిక సంఘాలు ఇప్పటికైనా రాజకీయ ప్రయోజనాలను ప్రక్కన బెట్టి అసంఘటిత, ఇన్ఫార్మల్ రంగాల కార్మిక సంఘాలను కలుపుకుని కార్మిక శ్రేయస్సు లక్ష్యంగా చేసిన చట్టాల అమలుకు ఐక్యంగా ఉద్య మిస్తే ఫలితం ఉండవచ్చు..

# అమృతమూర్తికి అభినందనలు

**మదర్స్ మిల్క్ బ్యాంక్ కు మూడు లీటర్ల పాలు ఇచ్చిన ఓ అమ్మ**

**అమ్మా మీ రుణం తీర్చలేనిదంటూ కొనియాడిన జీజీహెచ్ ఆర్. ఎం.ఓ డాక్టర్ హేమలత**




అనంతపురర్ : తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానం. అంతటి ప్రాధాన్యం కలిగిన పాలు లేక..ఎందరో తల్లులు తల్లడిల్లుతున్నారు. తమ బిడ్డలకు పాలు ఇవ్వలేకపోతున్నామని ఆవేదన చెందుతున్నారు. ఇదే సమయంలో ఓ తల్లి తన బిడ్డకు పాలు ఇచ్చాక.. మిగిలిన పాలను మదర్స్ మిల్క్ బ్యాంక్ కు దానంగా ఇవ్వడం అది కూడా ఇప్పటి వరకు మూడు లీటర్ల పాలు ఇవ్వడం ఒక రికార్డుగా చెప్పారు అనంతపురంలోని ప్రభుత్వ సర్వజనాస్పత్రి ఆర్.ఎం.ఓ డాక్టర్ గుజ్జుల హేమలత. రాయదుర్గం చెందిన మల్లికార్జున భార్య త్రివేణి గడచిన నెల 24న మగ బిడ్డకు జన్మనిచ్చారు. ప్రభుత్వాస్పత్రిలో సాధారణ కాన్పు అయ్యారు. అయితే తొమ్మిది నెలలు నిండకనే అంటే ఏడో నెలలోనే బిడ్డ పుట్టడం, తక్కువ బరువు ఉండడంతో ఇక్కడి ఆస్పత్రిలోని నియోనేటల్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్ లో అడ్మిట్ చేశారని ఆర్. ఎం. ఓ తెలిపారు. త్రివేణి తన బిడ్డకు పాలు ఇస్తూనే తన బిడ్డలాగే ప్రతి బిడ్డ ఆరోగ్యంగా ఉండాలని భావించి అనంత మదర్స్ మిల్క్ బ్యాంక్ కు ఇప్పటి వరకు ఏకంగా మూడు లీటర్ల పాలు దానంగా ఇవ్వడం గర్వంగా ఉందన్నారు. ఆ తల్లికి తామెంతో రుణపడి ఉంటామని పేర్కొన్నారు. అందరు బిడ్డలు ఆరోగ్యంగా ఉండాలని తపించడం నిజంగా ఒక తల్లికే సాధ్యమని మరోసారి త్రివేణి నిరూపించారని కొనియాడారు. ఈ సందర్భంగా త్రివేణి దాతృత్వానికి మెచ్చి ఆమెను పుట్టింటి సారెతో సన్మానించారు.

### మదర్స్ బ్యాంక్ ఉద్యోగుల కృషి ప్రశంసనీయం

అనంతపురంలోని సర్వజనాస్పత్రిలో కొత్తగా ఏర్పాటు చేసిన మదర్స్ మిల్క్ బ్యాంక్ విజయవంతంగా నిర్వహిస్తున్న ఉద్యోగులు న్యూట్రిషన్ సాయిపల్లవి, కౌన్సెలర్ రాధ, స్టాఫ్ నర్స్ సునీత, ఎస్.ఎన్.సీ.ఈ స్టాఫ్ నర్స్ పర్వీన్, సెక్యూరిటీ గార్డ్ సరోజ కృషి, చొరవను ఆర్.ఎం.ఓ డాక్టర్ గుజ్జుల హేమలత ప్రత్యేకంగా ప్రశంసించారు. ఆస్పత్రిలో ప్రసవం కోసం వచ్చే ప్రతి తల్లిని కలసి తల్లిపాల విశిష్టతను తెలియజేస్తూ..మిగులు పాలను మదర్స్ మిల్క్ బ్యాంక్ కు ఇచ్చి సహకరించాలని కోరుతూ అవగాహన కల్పిస్తుండడంతోనే మిల్క్ బ్యాంక్ విజయవంతంగా నడుస్తోందని కొనియాడారు.

# మోసం చేయడం జగన్ నైజం.. భవిష్యత్ గ్యారెంటీ ఇచ్చేది చంద్రబాబు నాయుడు

**ఎన్నికల్లో ఇచ్చిన హామీలు వంద శాతం అమలు చేస్తున్న కూటమి ప్రభుత్వం**

**బిటీపీ అనుకున్న సమయానికి పూర్తి చేసి నీళ్లు అందిస్తాం**

**వైసీపీ వాళ్ళు తప్పుడు ప్రచారం చేస్తున్నారు.. ప్రజలు నమ్మరు**

**ఎంపీ నిధులను దుర్వినియోగం చేశారు..**

**ప్రజల సమస్యలు, సంక్షేమ పథకాలు అందుతున్న తీరు తెలుసుకునేందుకే ఇంటింటికి పర్యటన.. ఎమ్మెల్యే అమిలినేని**

**రైతులకు ఈ నెలలోనే అన్నదాత సుఖీభవ అందిస్తాం**



కళ్యాణదుర్గం : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ప్రతి ఒక్కరు గ్రామాల్లో పర్యటించి ఇంటింటికి తిరుగుతూ వారికి ఏ సమస్యలు ఉన్నాయి, వారి ఇంట్లో తల్లికి వందనం వచ్చిందా లేదా, పింఛన్ వస్తుంటే ఎంత వస్తోంది, ఇంకా ఎలాంటి సమస్యలు ఉన్నాయి అంటూ తెలుసుకునేందుకు ఇంటింటికి తెలుగుదేశం చేపట్టామని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు.నేడు బ్రహ్మసముద్రం మండలం పాలవెంకటాపురం గ్రామంలో సుపరి పాలనకు తొలి ఏడాది పూర్తయినందున తొలి అడుగు ఇప్పటి వరకు అందించిన సంక్షేమ పథకాలు, వారికి ఉన్న సమస్యలు తెలుసుకునేందుకు ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు మండల పార్టీ నాయకులు, అన్ని శాఖల అధికారులతో కలసి పాల్గొనగా మహిళలు, గ్రామస్థులు, టీడీపీ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మోసపూరిత మాటలు చెప్పి బటన్లు నొక్కాడు తప్ప మరేమి అభివృద్ధి చేయలేదని, ఒక్క నీటి ప్రాజెక్టు కూడా పనులు చేయలేదని, గత ఐదేళ్లు బీటీపీ కాలువ పనుల్లో గంప మట్టి కూడా తీయకుండా ఎక్కడికక్కడ నాశనం చేశారని ఏద్దేవా చేశారు.. చంద్రబాబు నాయుడు భవిష్యత్తుకు గ్యారెంటీ అని ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అధికారంలోకి వచ్చిన వెంటనే పింఛన్లు పెంపు, ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం అమలు చేసి నిరూపించుకున్నారు.. వైసీపీ నాయకులు తప్పుడు ప్రచారాలు చేసుకుంటూ గ్రామాల్లోకి వెళుతున్నారని ప్రజలు అలాంటి వారి మాటలు నమ్మే పరిస్థితిలో లేరని, ఏకంగా రంగయ్య ఎంపీ నిధులు దుర్వినియోగం చేశారని అన్నారు.. గ్రామంలో ఒక్కో ఇంట్లో నలుగురు, ఐదుగురు చదువుతున్న కుటుంబాలకు కూడా తల్లికి వందనం వంద శాతం వచ్చిందని, అదే జగన్ ప్రభుత్వంలో ఒకరికి మాత్రమే ఇచ్చారని మహిళలే చెబుతున్నారని అన్నరు. మహిళలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఈ నెలలోనే రైతులకు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా వారి ఖాతాల్లోకి నగదు జమచేయడం జరుగుతుందన్నారు.. పలు కాలనీల్లో పర్యటించి మహిళలు రైతులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు.. తల్లికి వందనం ఎంతమందికి వచ్చింది, పింఛన్లు రాని వారు, నూతన ఇళ్ల కోసం సచివాలయం వెళ్లి దరకాస్తు చేసుకోవాలని, సిబ్బంది కూడా అందుబాటులో ఉండి ప్రజలకు సేవలు అందించాలని సూచించారు. సుపరి పాలనలో తొలి అడుగులో భాగంగా సమస్యలు తెలుసుకునేందుకు ఇంటింటికి వెళుతుంటే వారు ఎమ్మెల్యే, అధికారులతో కలసి వచ్చారని సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు.. అధికారులు కూడా ఎక్కడి సమస్యలు అక్కడే పరిష్కరిస్తున్నారని తెలిపారు.. ప్రతి గ్రామంలోనూ పర్యటిస్తామని తెలిపారు..

## ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు మెగా పీటీఎం2.0లో పాల్గొనాలి

**మీ పిల్లల కోసం నిర్వహిస్తున్న కార్యక్రమం ఇది.. ఎమ్మెల్యే పరిటాల సునీత**

**మెగా పీటీఎంకి ఎమ్మెల్యే సునీతకు విద్యాశాఖ అధికారుల ఆహ్వానం**

**ఏర్పాట్లలో ఎక్కడా లోటుపాట్లు ఉండకూడదని ఆదేశం**

**గ్రీన్ పాస్ పోర్ట్ గురించి అవగాహన కల్పించాలని సూచన**




రాప్తాడు : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యా వ్యవస్థలో అనేక మార్పులు తెస్తోందని.. అందులో భాగంగా నిర్వహించే మెగా పీటీఎం2.0 కార్యక్రమంలో ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొనాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పిలుపునిచ్చారు. అనంతపురం జిల్లా విద్యాశాఖ అధికారి ప్రసాద్, ఎస్ఎస్ఏ పీఓ శైలజ ఇతర అధికారులు ఎమ్మెల్యే సునీతను అనంతపురం క్యాంప్ కార్యాలయంలో ప్రత్యేకంగా కలిశారు. మెగా టీచర్స్ పేరెంట్స్ మీటింగ్ కు ఆహ్వానం పలికారు. అలాగే గ్రీన్ పాస్ పోర్టులను ఆవిష్కరించారు. గురువారం రోజు చేపట్టబోయే కార్యక్రమాల గురించి వివరించారు. మెగా పీటీఎం2.0ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందని.. ఎక్కడా ఎలాంటి లోటు పాట్లు లేకుండా చూడాలని ఎమ్మెల్యే సునీత ఆదేశించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు ఉన్నతంగా ఉండాలనే లక్ష్యంతో, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల మధ్య సమన్వయం నెలకొల్పడానికి మెగా పీటీఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ప్రాథమిక పాఠశాలల నుంచి జూనియర్ కళాశాలల వరకు పండగ వాతావరణంలో ఈ సమావేశాలు ఉంటాయన్నారు. ఇతర పనులు ఉన్నాయని.. తల్లిదండ్రులు ఈ కార్యక్రమానికి గైర్హాజరు కావద్దన్నారు. ఇక్కడ మీ పిల్లలకు సంబంధించిన అనేక విషయాలు, ప్రభుత్వం విద్యా పరంగా చేస్తున్న కార్యక్రమాలు తెలుసుకునే అవకాశం ఉంటుందన్నారు. మీ పిల్లల భవిష్యత్ కోసం ఒక్కరోజు సమయం కేటాయించాలన్నారు. పిల్లల ప్రగతి నివేదికలను మీకు తెలియడంతో పాటు ఆటలు, సాంస్కృతిక, ఇతరత్రా రంగాల్లో కనబరిచిన ప్రతిభ గురించి తెలుసుకుంటారన్నారు. ఆరోగ్యపరంగా పరీక్షలు చేయించి వారి వివరాలు పొందుపరుస్తారన్నారు. అదే సమయంలో తల్లులకు రంగోలి, తండ్రులకు టగ్ ఆఫ్ వార్, పిల్లలకు వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు కూడా అందజేస్తారన్నారు. విద్యాసంస్థల ప్రాంగణంలో తల్లిదండ్రులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు బృందం ఫోటోలు తీసుకోవడం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అన్నిటికంటే ముఖ్యంగా తల్లిపేరుతో ఒక మొక్కను విద్యార్థికి అందజేస్తారని..అది పెంచే బాధ్యత వారిదేనన్నారు. అందుకే ఇందుకోసం గ్రీన్ పాస్ పోర్ట్ కూడా ఇస్తున్నట్టు ఎమ్మెల్యే సునీత చెప్పారు. ప్రభుత్వం చేపట్టిన ఈ ముఖ్యమైన కార్యక్రమంలో తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, పూర్వ విద్యార్థులు పాల్గొనాలని ఆమె పిలుపునిచ్చారు...

# వైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధి మరిచి.. వినాశనం సృష్టించారు

**అందుకే వారిని 11 సీట్లకే పరిమితం చేశారు**

**ఏడాది కాలంలోనే అభివృద్ధి, సంక్షేమం రెండూ అందిస్తున్నాం**

**పూలకుంటలో జరిగిన సుపరిపాలన కార్యక్రమంలో పరిటాల సునీత**

**గ్రామంలో ఘన స్వాగతం పలుకుతూ ఎమ్మెల్యే సునీతకు ఆహ్వానం**

**పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్ట్, దాతల సహకారంతో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ ప్రారంభం**





రాప్తాడు : గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధి చేయడం అటు ఉంచితే.. అంతటా వినాశనం సృష్టించారని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా అనంతపురం రూరల్ మండలం పూలకుంట గ్రామంలో ఆమె పర్యటించారు. గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే సునీతకు టపాసులు కాలుస్తూ, పూల వర్షం కురిపిస్తూ స్వాగతం పలికారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఇంటింటికి వెళుతూ ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు. సంక్షేమ పథకాలు అమలుపై ప్రజల నుంచి హర్షం వ్యక్తమైంది. ముఖ్యంగా తల్లికి వందనం, పింఛన్ల పెంపుపై గ్రామంలో అన్నిచోట్ల మంచి స్పందన కనిపించింది. గ్రామంలోని ప్రధాన రహదారితో పాటు బీసి, ఎస్సీ కాలనీలను సందర్శించారు. బీసీ కాలనీలో సిసి రోడ్లు వేయాలని ఎమ్మెల్యే సునీతకు విజ్ఞప్తి చేశారు. గతంలో నిర్మించిన సిసి రోడ్డు మధ్యలో ప్రస్తుత పంచాయతీ సర్పంచ్ పైప్ లైన్స్ కోసం తవ్వి సరిగా ప్యాచ్ వర్క్ చేయకుండా ఉన్న రోడ్డును ధ్వంసం చేసినట్లు స్థానికులు వాపోయారు. అలాగే గ్రామంలో త్రాగునీటి సమస్య పరిస్కారం కోసం విద్యుత్ లైన్ ఏర్పాటుకు సంబంధిత అధికారులతో మాట్లాడి... వారం రోజుల్లోపు సమస్య పరిష్కరించాలని ఆదేశించారు. ఇటీవల అనారోగ్యంతో అక్కుల రెడ్డి అనే టీడీపీ నాయకుడు మరణించగా వారి ఇంటికి వెళ్లి అతని భార్య వెంకటలక్ష్మిని పరామర్శించారు. అనంతరం పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్ట్ మరియు చియ్యేడు సాయినాథ్ రెడ్డి ఇతర దాతల సహకారంతో ఏర్పాటు చేసిన రక్షిత త్రాగునీటి ప్లాంట్ ను గ్రామస్థులతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ గత ఐదేళ్లలో ఎమ్మెల్యేగా ఉన్న వ్యక్తి కనీసం గ్రామాల్లో మౌలిక వసతులు గురించి కూడా పట్టించుకోలేదన్నారు. తాము మొదలు పెట్టిన పనులను కూడా ఆపేసి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేశారన్నారు. కమీషన్లు ఇస్తేనే పనులు చేస్తామన్నట్టుగా వారి పాలన సాగిందన్నారు. ఏడాది కాలంలోనే రాప్తాడు నియోజకవర్గ వ్యాప్తంగా రికార్డు స్థాయిలో రోడ్ల నిర్మాణాలు జరిగాయన్నారు. ఇంకా కొన్ని గ్రామాల్లో రోడ్లు వేయాల్సి ఉందన్నారు ఇప్పటికే సంక్షేమ పథకాలు అన్ని అమలు చేస్తున్నామని ఇదే నెలలో అన్నదాత సుఖీభవ కింద రైతులకు 20వేల రూపాయలు ఆర్థిక సాయం అందుతుందన్నారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కూడా ఉంటుందని చెప్పారు. ఏడాది పాలనపై ప్రజల్లో పూర్తిస్థాయిలో హర్షం వ్యక్తమవుతోందని.. రానున్న నాలుగేళ్లలో మరింత అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు ముఖ్యంగా రాప్తాడు నియోజకవర్గంలో సాగు, తాగునీటి సమస్య తీర్చడంతో పాటు పారిశ్రామికంగా కూడా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని ఎమ్మెల్యే సునీత తెలిపారు...

## డంపింగ్ యార్డ్ తరలించపోతే

# ఎన్నికల్లో పోటీ చేయనన్నావ్

**మరి మాట తప్పి ఎలా పోటీ చేశావ్.. మాజీ ఎమ్మెల్యే అనంతకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రశ్న**

**నారాయణపురంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం**



అనంతపురం : అనంతపురం నగరంలో ఉన్న డంపింగ్ యార్డ్ ను తరలించకపోతే వచ్చే ఎన్నికల్లో పోటీ చేయనని చెప్పిన అనంత వెంకట్రామిరెడ్డి గత ఎన్నికల్లో ఎందుకు పోటీ చేశారని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ప్రశ్నించారు. అర్బన్ నియోజకవర్గంలోని నారాయణపురం పంచాయతీలో ఆయన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి ఏడాది కాలంలో చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ప్రతి ఇంటి వద్ద ఎమ్మెల్యేకు మంచి స్పందన కనిపించింది. ముఖ్యంగా సంక్షేమ పథకాలపై ప్రజల నుంచి హర్షం వ్యక్తమైంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొలి ఏడాదిలోనే ఇచ్చిన హామీలను నెరవేర్చామని దగ్గుపాటి అన్నారు. అంతే కాకుండా రాష్ట్రానికి ముఖ్యమైన చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో భారీగా పెట్టుబడులు వస్తున్నాయని ఇప్పటికి 8.50 లక్షలు ఉద్యోగాలు కూడా వచ్చాయన్నారు. గత ఎన్నికల ముందు మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ఈసారి డంపింగ్ యార్డ్ తరలించకపోతే ఎన్నికల్లో పోటీ చేయనని సవాల్ చేశారని అయితే మాట తప్పి మళ్లీ ఎన్నికల్లో పోటీ చేశారన్నారు. అంత పెద్ద మనిషి మాట ఇచ్చి తప్పారని విమర్శలు చేశారు. అక్టోబర్ 2 నాటికి డంపింగ్ యార్డ్ పూర్తి స్థాయిలో తరలిస్తామని ఆయన స్పష్టం చేశారు. 750 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం, 80 కోట్లతో నడిమి వంక, మరువ వంక ప్రొటెక్షన్ వాల్స్ నిర్మిస్తామన్నారు. నారాయణపురం పంచాయతీలోని ఈ ఏడాదిలోని అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసినట్లు తెలిపారు. 6 కోట్లతో ఇప్పటికే సిసి రోడ్లు వేశామని, ఎన్ఆర్ఈజిఎస్ నిధులతో మరో రెండు కోట్ల రూపాయల పనులు చేపట్టినట్లు వివరించారు. నారాయణపురం పంచాయతీలో తాగునీటి సమస్యను తీర్చేందుకు పీఏబీఆర్ నుంచి ప్రత్యేకంగా పైప్ లైన్ వేసినట్లు చెప్పారు. అది కూడా త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. ఏడాది కాలంలోనే ఇంత అభివృద్ధి చేసామని.. కచ్చితంగా నాలుగేళ్లలో మరింత అభివృద్ధి చేస్తారన్నారు. పదేళ్ల పాటు తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉంటుందని.. ఏపీ నెంబర్ వన్ గా మార్చడమే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమని అది చేసి చూపిస్తారని దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు డిష్ నాగరాజు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి తలారి ఆదినారాయణ, పలు కార్పొరేషన్ డైరెక్టర్లు పరమేశ్వర్, కడియాల కొండన్న, తెలుగుయువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, టిడిపి నాయకులు అడపాల రఘు, బాలా, ఈశ్వరయ్య, వడ్డే హరి, వెంకట లక్ష్మీ, వరాలమ్మ, హాజీ, నెట్టెం బాలకృష్ణ, ఈడిగ నాగభూషణం, జయరాం నాయక్, పంచాయతీ సెక్రటరీ ప్రవీణ్ టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బిగ్, జనతా క్యాంటిన్ లలో నాణ్యమైన

# ఆహార పదార్థాలను అందించాలి :

## టిటిడి ఈవో జె. శ్యామలరావు.



తిరుపతి : తిరుమలలో శ్రీవారి దర్శనార్థం వచ్చే భక్తులకు బిగ్, జనతా క్యాంటిన్లలో నాణ్యమైన ఆహార పదార్థాలు అందించాలని టిటిడి ఈవో జె. శ్యామల రావు కోరారు. టిటిడి పరిపాలనా భవనంలోని సమావేశ మందిరంలో గుర్తింపు ఉన్న హెూటళ్ల నిర్వాహకులతో బుధవారం టిటిడి అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరితో కలిసి ఈవో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో శ్యామల రావు మ్లాట్లాడుతూ, శ్రీవారి దర్శనం కోసం ప్రపంచ వ్యాప్తంగా భక్తులు వస్తుంటారని, వారికి సేవా దృక్పధంతో నాణ్యమైన ఆహార పదార్థాలు, పరిశుభ్రత, లాభాపేక్ష లేకుండా నిర్దేశించిన ధరలకు అందించాలన్నారు. తిరుమలలో బిగ్, జనతా క్యాంటిన్ల నిర్వహణ కోసం గత నెల 23వ తేదీ నోటిఫిషన్ జారీ చేశారు. సదరు ఈవోఐ సంబంధించిన సందేహాలపై గుర్తింపు ఉన్న హెూటళ్ల నిర్వాహకులు తమ ఆసక్తిని వ్యక్తం చేసేందుకు / ఫ్రీ బిడ్ మీటింగ్ ను టిటిడి ఈవో శ్రీ జె. శ్యామల రావు, టిటిడి అదనపు ఈవో శ్రీ సిహెచ్. వెంకయ్య చౌదరి నిర్వహించారు. తిరుమలలో బిగ్, జనతా హెూటళ్ల నిర్వహణలో నాణ్యత ప్రమాణాలు, పరిశుభ్రత పాటించాలని, లాభాపేక్ష లేకుండా నిర్దేశించిన ధరల ప్రకారం ఆహార పదార్థాలను అందించాలని వారిని ఈవో, అదనపు ఈవో కోరారు. నిర్ధారించిన నియమాలకు లోబడి బిగ్, జనతా క్యాంటిన్ లో కేటాయింపు ఉంటుందని ఈ సందర్భంగా చెప్పారు. ఈ సమావేశంలో బిగ్, జనతా హెూటళ్ల నిర్వహణలో టెండర్ ప్రాసెస్ మరియు తదితర నియమ నిబంధనలను గుర్తింపు, ఆసక్తి ఉన్న హెూటళ్ల నిర్వాహకులు నివృత్తి చేసుకున్నారు. హెూటళ్ల నిర్వాహకులు పలు సందేహాలు వ్యక్తం చేయగా వాటిని టిటిడీ ఈవో, అదనపు ఈవో నివృత్తి చేశారు. ఈ సమావేశంలో అదనపు ఎఫ్.ఏ.ఓ రవి ప్రసాదు, తిరుమల ఎస్టేట్ ఆఫీసర్ కె. వెంకటేశ్వర్లు, ఆసక్తి , గుర్తింపు ఉన్న పలు హెూటళ్ల నిర్వాహకులు పాల్గొన్నారు.

## కార్మిక ఉద్యోగులను ప్రభుత్వానికి యాజమాన్యానికి బానిసలుగా తెచ్చే లేబర్ కోడ్ లు అవసరం లేదు - సిఐటియు ...




కామారెడ్డి, : బుధవారం నాడు కామారెడ్డి జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం ముందు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా భారీ బహిరంగ సభ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన సిఐటియు. సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం నుండి కొత్త బస్టాండ్ మీదుగా భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం బహిరంగ సభ నిర్వహించారు. ఈ సభకి సిఐటియు రాష్ట్ర నాయకులు పాలడుగు సుధాకర్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ.. కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని, దానిలో భాగంగానే నాలుగు లేబర్ కోడ్ లను తెచ్చిందని అన్నారు. రానున్న రోజుల్లో కార్మికులను, ఉద్యోగులను ప్రభుత్వానికి, యాజమాన్యానికి బానిసలుగా మార్చేందుకు ఈ కోడ్ లను తెచ్చారని, వాటిని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కార్మికులకు రోజువారి పని దినం 12 గంటలకు పెంచాలని కేంద్ర ప్రభుత్వం చూస్తోందని, అదే పద్ధతిలో రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 282 ను తీసుకువచ్చి రోజు పది గంటలు కార్మికులతో పని చేయించాలని చూస్తున్నారని, అది పూర్తిగా కార్మికుల హక్కులు కాలరాయటమే అని అన్నారు. వెంటనే 8 గంటల పని దినాన్ని కార్మికులకు కొనసాగించాలని, అదేవిధంగా కనీస వేతనం 26,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మిక సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలన్నారు. బ్యాంకింగ్, రైల్వేస్, ఎల్ఐసి లను కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పే నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కన్వీనర్ చంద్రశేఖర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కొత్త నరసింహులు, మున్సిపల్ యూనియన్ జిల్లా నాయకులు రాజనర్సు, దీవెన, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ముదాం అరుణ్, అంగన్వాడి వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బాబాయ్, ఆశా వర్కర్స్ జిల్లా కార్యదర్శి రాజశ్రీ, గ్రామ పంచాయతీ యూనియన్ జిల్లా అధ్యక్షులు బాలనర్సు, మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కిష్టా గౌడ్, బీడీ వర్కర్స్ యూనియన్ నాయకులు సత్యం, చంద్రమౌళి, మెడికల్ రిప్స్ నాయకులు రవీంద్రాచారి, ప్రేమ్, పెన్షనర్స్ అసోసియేషన్ విజయరామరాజు, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

## జగన్ డ్రామాలను ప్రజలు గ్రహించాలి:

## దేవినేని ఉమామహేశ్వర రావు




అమరావతి : తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు, వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిపై తీవ్ర విమర్శలు గుప్పించారు. బంగారుపాలెం మార్కెట్ యార్డ్‌లో జగన్ రెడ్డి చేపట్టిన రైతుల పరామర్శ ర్యాలీని రాజకీయ డ్రామాగా అభివర్ణించారు. ఈ సందర్భంగా ఆయన గొల్లపూడి టీడీపీ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, జగన్ రెడ్డి రాష్ట్ర ప్రజలను మభ్యపెట్టేందుకు, విద్వేషాలు రెక్కెత్తించేందుకు కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు.దేవినేని ఉమా ఆరోపిస్తూ, జగన్ రెడ్డి ముందస్తు వ్యూహంతో రైతుల పేరుతో రాజకీయ లబ్ధి పొందేందుకు మామిడి రైతుల పరామర్శ పేరిట ర్యాలీలు నిర్వహిస్తున్నారని, ట్రాక్టర్లతో మామిడి కాయలను రోడ్డుపై పోసి నాటకాలు ఆడుతున్నారని విమర్శించారు. “తాడేపల్లి ప్యాలెస్‌లో ఐదేళ్లు పడుకొని, రాష్ట్రాన్ని దోచుకున్న జగన్ రెడ్డి, ఇప్పుడు రైతుల గురించి మాట్లాడుతున్నారా? గతంలో కిలో మామిడి రూ.2 ఉన్నప్పుడు ఎన్నడైనా రైతుల గురించి మాట్లాడారా?” అని ప్రశ్నించారు. బంగారుపాలెంలో జగన్ ర్యాలీ సమయంలో గంజాయి బ్యాచ్‌తో జిందాబాద్ లు కొట్టించుకునేందుకు వచ్చారని, ఈ డ్రామాలన్నీ ఆయన వ్యూహకర్తల పన్నాగమని ఆయన ఆరోపించారు.జగన్ రెడ్డి గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో ముంచారని, పోలీసులను దుర్వినియోగం చేసి, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను నాశనం చేశారని దేవినేని ఉమా ఆరోపించారు. “పోలీసులను రాక్షసులంటూ ఇప్పుడు విమర్శిస్తున్న జగన్, గతంలో వారిని ఎలా వాడుకున్నారో రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు” అని వ్యాఖ్యానించారు. అసెంబ్లీకి రాకుండా, 11 సీట్లతో ప్రతిపక్ష హెూదా కూడా సాధించలేని జగన్, పిరికితనంతో రాజకీయ కుట్రలకు పాల్పడుతున్నారని, రాష్ట్ర ప్రభుత్వ బ్రాండ్‌ను దెబ్బతీసేందుకు 200 దేశీ, విదేశీ కంపెనీలకు మెయిల్స్ పంపారని ఆయన ఆరోపించారు.చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం అనేక చర్యలు తీసుకుంటున్నదని దేవినేని ఉమా ఉద్ఘాటించారు. “మామిడి రైతులకు కిలోకు రూ.4 సాయం చేస్తాం, కోకో, బర్లీ పొగాకు రైతులను ఆదుకున్నాం. 48 గంటల్లో ధాన్యం బకాయిలు చెల్లించి, వెయ్యి కోట్ల బకాయిలను తీర్చమని మంత్రి మండలి ఆదేశించారు” అని వివరించారు. జగన్ రెడ్డి గతంలో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేసి రైతులను ఆదుకున్న దాఖలాలు లేవని ఆయన విమర్శించారు.మహిళలను కించపరిచేలా మాజీ శాసనసభ్యుడు మాట్లాడిన నీచమైన వ్యాఖ్యలను జగన్ సమర్థిస్తున్నారని, ఆయన సాక్షి ఛానల్ దీనిని ఖండించకపోవడం జగన్ మానసిక స్థితిని ప్రతిబింబిస్తుందని దేవినేని ఉమా ఆగ్రహం వ్యక్తం చేశారు. “జగన్ రెడ్డి రాష్ట్రానికి ద్రోహం చేస్తున్నారు. ఆయన కుట్రలు, డ్రామాలను రాష్ట్ర ప్రజలు గ్రహించాలి” అని పిలుపునిచ్చారు.

# శ్రమజీవుల సమర నినాదం..

జాతీయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నేడు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జరగనున్నది. అన్ని రంగాల్లోని సుమారు 30 కోట్ల మంది కార్మికులు, ఉద్యోగులు, అధికారులు, రైతులూ.. సంఘాల కతీతంగా ఐక్యమై సమ్మె చేపట్టనున్నారు. నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న వినాశకర ఆర్థిక విధానాలను నిరసిస్తూ ఈ సమ్మె జరుగనున్నది. ప్రైవేటీకరణ విధానాలను విరమించుకుని ప్రభుత్వరంగ సంస్థలను బలోపేతం చేయాలి, అధిక ధరలను అరికట్టాలి, పాత పెన్షన్ స్కీం పునరుద్ధరించాలి, కనీస వేతనాలు చెల్లించాలి, కార్మిక వ్యతిరేక చట్ట సవరణలు విరమించుకోవాలి, కార్పొరేట్ల కోసం కాకుండా కష్టజీవులకు మేలు కలిగేలా విధానాల రూపకల్పన జరగాలి అనేవే.. ఈ సమ్మెలో ప్రధానమైన డిమాండ్లు..

### శ్రామిక ప్రజల ధర్మాగ్రహం

భారత్ మాతాకీ జై అనే నినాదంతో దేశ ప్రజలను ఆక ర్షించి, వారి ఓట్లు సంపాదించి గద్దెనెక్కిన నేటి మన పాల కులు.. ఆ భారతమాత ఒంటి మీదున్న ఆభరణాలన్నింటినీ ఒక్కొక్కటిగా ఒలిచి, విదేశీయులకు అప్పజెప్పి, భారత మాతను నిరుపేదగా నిలబెట్టే తతంగం నేడు మన కళ్ల ముందే నడుస్తున్నది. నాడు ఒక్క ఈస్టిండియా కంపెనీ మన దేశాన్ని రెండు వందల ఏళ్ల బానిసత్వంలోకి నెట్టేసింది. నేడు అలాంటి ఈస్టిండియా కంపెనీలెన్నింటికో మన పాలకులు తలుపులు బార్లా తెరుస్తున్నారు. ఈ తరహా వినాశకర విధానాలపై దేశభక్త శ్రామిక జనులు ఎక్కుపెట్టిన ధర్మాగ్రహమే నేడు దేశవ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మె. 1991లో ఈ దేశ ఆర్థిక వ్యవస్థకు నూతన ఆర్థిక విధానం అనే ఒక విషపూరిత వైరస్ ఇంజెక్ట్ చేయబడింది. ఆనాటి నుండి అంబేద్కర్ రాసిన సంక్షేమ రాజ్యాంగం పక్కకు పోయి.. అంబానీ అదానీల కోసం పునర్ లిఖించబడిన

# ఇవాళ రాత్రే బిగ్ డీల్..! అందరిచూపు పెద్దన్న వైపే.. భారత్‌కు కలిసొచ్చేనా..



అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వివిధ దేశాలపై విధించిన పన్ను నిర్ణయాలపై ఎక్కడా వెనక్కి తగ్గడం లేదు. తన షరతులకు ఒప్పుకుంటే ఓకే.. లేకపోతే భారీగా టారీఫ్‌లు విధిస్తున్నారు. ఇప్పటికే చైనా, బ్రిటన్‌లతో డీల్ కుదిరిందని చెప్పిన ట్రంప్.. భారత్‌తో ఒప్పందానికి సంబంధించి కీలక విషయాలు వెల్లడించారు. ట్రంప్ అధికారంలోకి వచ్చాక మిగితా దేశాలపై ట్యాక్సులతో విరుచుకుపడుతున్నారు. ఎడాపెడా పన్నులు విధిస్తూ తన షరతులకు ఒప్పుకునేలా చేస్తున్నాడు. ఇప్పటికే చైనా, భారత్ సహా ఎన్నో దేశాలపై ట్రంప్ పన్ను విధించారు. అయితే వాటిని 90రోజుల పాటు నిలిపివేశారు. ఆ తర్వాత పలు దేశాలతో సరికొత్త ట్రేడ్ డీల్ కుదుర్చుకుంటూ ముందుకు సాగుతున్నారు. ఇప్పుడు ఈ కోవలోనే భారత్ చేరనున్నట్లు తెలుస్తోంది. భారత్‌తో ఒక అద్భుత డీల్ జరగబోతుంది.. ఇది చాలా స్పెషల్ అంటూ ట్రంప్ ఇటీవలే వ్యాఖ్యానించారు. దీంతో ఏంటా డీల్ అనేది అందరిలో ఆసక్తి నెలకొంది. టారీఫ్‌లకు సంబంధించి 14 దేశాలకు ట్రంప్ లేఖలు రాశారు. ఇప్పటికే బ్రిటన్, చైనాలతో ఒప్పందలు కుదిరినట్లు తెలిపారు. దీంతో ఆయా దేశాలపై టారీఫ్‌లు తాత్కాలికంగ తగ్గించినట్లు వివరించారు. మిగితా దేశాలు సైత తమ షరతులకు దిగిరావాలని.. లేకపోతే తీవ్ర పరిస్థితులు ఎదుర్కొంటారని ట్రంప్ హెచ్చరించారు. తమ షరతులకు ఒప్పుకోకపోతే ఎంత టారీఫ్‌లు విధిస్తామో ఆయా దేశాలకు లేఖలు రాసినట్లు తెలిపారు.భారత్‌తో డీల్.. దాదాపుగా ఖరారైందని ట్రంప్ అన్నారు. భారత్ %-% అమెరికా మధ్య ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న మినీ ట్రేడ్ డీల్ ఇవాళ రాత్రి 10గంటలకు ప్రకటించే అవకాశముందని అంతర్జాతీయ మీడియాలో కథనాలు వస్తున్నాయి. అమెరికా గతంలో ప్రకటించిన 10శాతం బేస్‌లైన్ టారిఫ్‌లు ఒప్పందం తర్వాత కూడా కొనసాగుతాయని తెలుస్తోంది. అయితే ఈ ఒప్పందంలో భాగంగా.. వస్త్ర, తోలు ఉత్పత్తులు వంటి శ్రమతో కూడిన రంగాలకు ఊరట దక్కే అవకాశం ఉందని సమాచారం. అయితే వ్యవసాయ ఉత్పత్తులు ఈ మినీ ట్రేడ్ డీల్‌లో భాగం కావు అని జాతీయ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. దీనికి సంబంధించి ఇరు దేశాల అధికారుల మధ్య చర్చలు సాగుతున్నాయి.ఒకవేళ ఒప్పందం కుదరకపోతే ట్రంప్ గతంలో విధించినటువంటి 26శాతం పన్నులు మళ్లీ అమల్లోకి వచ్చే అవకాశాలు ఉన్నాయి. అయితే దేశానికి సంబంధించిన ఒప్పందాల విషయంలో భారత్ తొందరపడదని కేంద్రమంత్రి పీయూష్ గోయల్ స్పష్టం చేశారు. డెడ్ లైన్ల ఆధారంగ ఒప్పందాలు కుదుర్చుకోమన్నారు. జాతీయ ప్రయోజనాల దృష్ట్యా మాత్రమే మేము అమెరికాతో ఒప్పందంపై సంతకం చేస్తామని చెప్పారు.

## నెలకు రూ. 20 వేలతో

# రూ. 7 కోట్ల నిధి రెడీ.. బుర్ర ఖరాబయ్యే ఇన్వెస్ట్‌మెంట్ ఐడియా మీకోసం..



%హాఎర్‌వమ్ఫ్అష ×అజవర్ఎవత్ౖరాశ్రీఖఅ: ాఖ్రా% అనేది దీర్ఘకాలిక సంపద సృష్టికి ఒక శక్తివంతమైన సాధనం. సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ (%ాఖ్రా%) మీరు ఒక నిర్దిష్ట మొత్తాన్ని క్రమం తప్పకుండా పెట్టుబడి పెట్టడానికి అనుమతిస్తుంది. మీరు మ్యూచువల్ ఫండ్ కంపెనీతో లేదా మీరే స్వంతంగా ఏర్పాటు చేసుకోవచ్చు సిప్ (సిస్టమ్యాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్) అనేది మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడి పెట్టడానికి ఒక ప్రణాళికాబద్ధమైన మార్గం. ప్రతి నెలా ఒక నిర్ణీత మొత్తాన్ని పెట్టుబడిగా పెట్టడం ద్వారా, మీరు దీర్ఘకాలంలో గణనీయమైన సంపదను సృష్టించవచ్చు. లను మ్యూచువల్ ఫండ్లుగా లేదా వాటికి భిన్నంగా తప్పుగా భావిస్తుంటారు. అయితే, వాస్తవం ఏమిటంటే %ాఖ్రా% (సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్) అనేది కేవలం పెట్టుబడి విధానం, ఫండ్ కాదు.ఇది మీకు నచ్చిన మ్యూచువల్ ఫండ్ లేదా పథకంలో కాలానుగుణంగా పెట్టుబడి పెట్టడానికి మిమ్మల్ని అనుమతిస్తుంది. ఇది పెట్టుబడిదారులు తమ డబ్బును కావాల్సిన ఈక్విటీ-సంబంధిత ఫండ్‌ల వైపు మళ్లించడానికి అనుమతిస్తుంది. ప్రస్తుతం %ాఖ్రా%లలో పెట్టుబడి పెడుతుంటే లేదా మీరు అనుభవం లేనివారైతే, క్రమబద్ధమైన పెట్టుబడి ప్రణాళికలో నెలకు రూ. 20,000 పెట్టుబడితో రూ. 7 కోట్ల గణనీయమైన కార్పస్‌ను ఎలా సంపాదించాలో చూద్దాం..సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ అంటే ఏమిటి? అనేది మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడి పెట్టడానికి ఒక మార్గం, ఎందుకంటే ఇది పెట్టుబడిదారులు తమ నిధులను వారు ఎంచుకున్న మ్యూచువల్ ఫండ్ పథకంలోకి స్థిరంగా మళ్లించడానికి అనుమతిస్తుంది. ఇది పెట్టుబడిదారులు మ్యూచువల్ ఫండ్లలో నిర్ణీత మొత్తాన్ని పెట్టుబడి పెట్టడానికి అనుమతిస్తుంది. మీరు మీ ఎంపికను బట్టి రోజువారీ, వార, నెలవారీ, త్రైమాసిక లేదా వార్షికంగా పెట్టుబడి పెట్టవచ్చు.ఎలా పనిచేస్తుంది?సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ (%ాఖ్రా%) మీరు ఒక నిర్దిష్ట మొత్తాన్ని క్రమం తప్పకుండా పెట్టుబడి పెట్టడానికి అనుమతిస్తుంది. మీరు మ్యూచువల్ ఫండ్ కంపెనీతో లేదా మీరే స్వంతంగా ని ఏర్పాటు చేసుకోవచ్చు. మీ బ్యాంక్ ఖాతా నుంచి నిర్దిష్ట మొత్తాన్ని నెలవారీగా మీరు ఎంచుకున్న మ్యూచువల్ ఫండ్ పథకంలో పెట్టుబడి పెట్టవచ్చు. ఈ విధానం మీరు క్రమశిక్షణతో పెట్టుబడి పెట్టడానికి, కాలక్రమేణా సంపదను పెంచుకోవడానికి సహాయపడుతుంది. కాలిక్యులేషన్: నెలకు రూ. 20,000 పెట్టుబడితో రూ. 7 కోట్లు ఎలా? లో రాబడి మార్కెట్ పరిస్థితులపై ఆధారపడి ఉంటుంది. అయితే, దీర్ఘకాలంలో సగటున 12% నుంచి 15% వార్షిక రాబడిని ఆశించవచ్చు. మనం ఇక్కడ 12% నుంచి 15% రాబడిని పరిగణనలోకి తీసుకుందాం.కేస్ 1: వార్షిక రాబడి 12% అనుకుంటేనెలవారీ పెట్టుబడి: రూ. 20,000అంచనా వార్షిక రాబడి: 12%లక్ష్యం: రూ. 7 కోట్లుఈ లెక్కన, రూ. 7 కోట్ల కార్పస్ చేరుకోవడానికి మీకు సుమారు 24 నుంచి 25 సంవత్సరాలు పట్టవచ్చు.మొత్తం పెట్టుబడి: రూ. 20,000/నెలకు లి 12 నెలలు/సంవత్సరం లి 24 సంవత్సరాలు = రూ. 57.6 లక్షలుసంపాదించిన రాబడి: రూ. 7 కోట్లు %-% రూ. 57.6 లక్షలు = రూ. 6.424 కోట్లుకేస్ 2: వార్షిక రాబడి 15% అనుకుంటేనెలవారీ పెట్టుబడి: రూ. 20,000అంచనా వార్షిక రాబడి: 15%లక్ష్యం: రూ. 7 కోట్లుఈ లెక్కన, రూ. 7 కోట్ల కార్పస్ చేరుకోవడానికి మీకు సుమారు 20 నుంచి 21 సంవత్సరాలు పట్టవచ్చు.మొత్తం పెట్టుబడి: రూ. 20,000/నెలకు లి 12 నెలలు/సంవత్సరం లి 20 సంవత్సరాలు = రూ. 48 లక్షలుసంపాదించిన రాబడి: రూ. 7 కోట్లు %-% రూ. 48 లక్షలు = రూ. 6.52 కోట్లుఇవి గుర్తుంచుకోండి..ఈ లెక్కలు కేవలం అంచనాలు మాత్రమే. వాస్తవ రాబడి మార్కెట్ హెచ్చుతగ్గులకు లోబడి ఉంటుంది.మీరు చిన్న వయస్సులోనే పెట్టుబడి పెట్టడం ప్రారంభిస్తే, కాంపౌండింగ్ ప్రయోజనాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకోవచ్చు.మీరు క్రమం తప్పకుండా పెట్టుబడులను పెంచుకుంటూ పోతే (స్టెప్-అప్ , మీ లక్ష్యాన్ని మరింత త్వరగా చేరుకోవచ్చు.ఆర్థిక నిపుణుడి సలహా తీసుకోవడం ఎల్లప్పుడూ మంచిది.అనేది దీర్ఘకాలిక సంపద సృష్టికి ఒక శక్తివంతమైన సాధనం. క్రమశిక్షణతో కూడిన పెట్టుబడి ప్రణాళికను అనుసరించడం ద్వారా, మీరు మీ ఆర్థిక లక్ష్యాలను సాధించవచ్చు.

# మహిళలకు బ్యాడ్‌న్యూస్.. కొన్ని గంటల్లోనే భారీగా పెరిగిన బంగారం ధరలు



భౌగోళికంగా ఉద్రిక్త పరిస్థితుల కారణంగా బంగారం ధరలు దిగి వస్తుండగా, ఉదయం తగ్గినట్లే తగ్గి కొన్ని గంటల్లోనే బంగారం ధరలు భారీగా పెరిగాయి. గత వారం రోజులుగా లక్ష రూపాయలను దాటేసిన బంగారం.. తరవాత తగ్గుముఖం పట్టింది. కానీ ఈ రోజు పది గంటల సమయానికి భారీగా ఎగబాకింది.. మహిళలకు బ్యాడ్‌న్యూస్.. కొన్ని గంటల్లోనే భారీగా పెరిగిన బంగారం ధరలుఈ మధ్య కాలంలో బంగారం ధరలు ఒకింత భారీగా పెరిగాయి. దీంతో ప్రజలు, పెట్టుబడిదారులు ఈ ధరల పై ఎంతో ఆసక్తి చూపిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఎన్నో ఆర్థిక అంశాల కారణంగా బంగారం ధరలు పెరుగుతున్నాయి. దీనితో పాటు భారతదేశంలో కూడా బంగారం ధరలు ఎక్కువగా పెరుగుతున్నాయి.భారతదేశంలో బంగారం ధరలు ప్రతిరోజూ మారుతూ ఉంటాయి. ప్రస్తుతం, 24 క్యారెట్ బంగారం ధర రూ.98,840 వరకు ఉండగా, 22 క్యారెట్ బంగారం ధర రూ.90,600 వద్ద ఉంది. ఈ ధరలు కొన్ని నగరాల్లో మరింత ఎక్కువగా ఉండవచ్చు. ఎందుకంటే వాటి ఆఫర్-డిమాండ్, ట్యాక్స్ తదితర కారణాల వల్ల మార్పులు ఉండవచ్చు. అయితే ఇదే బంగారం ఉదయం గంటల సమయానికి చూస్తే రూ.98,290 ఉండేది. అంటే గతం రోజుతో పోలిస్తే భారీగా తగ్గుముఖం పట్టింది. కానీ కొన్ని గంటల్లోనే తులంపై ఏకంగా రూ.550 వరకు ఎగబాకింది.ఇది కూడా చదవండి: %హాఖితీజూష్ట్రశీఅవం%: కస్టమర్లకు ఇది కదా కావాల్సింది.. కేవలం రూ.5 వేలకే స్మార్ట్ ఫోన్.. పవర్‌ఫుల్ బ్యాటరీ, కెమెరా!ఇవి కూడా చదవండిగ్లోబల్ ఆర్థిక పరిస్థితులు. ప్రపంచంలో ఉన్న ఆర్థిక సంక్షోభాలు, యుఎస్ డాలర్ విలువ తక్కువవడం, ఇన్ఫ్లేషన్ కారణంగా బంగారం ధరలు పెరిగాయి.బంగారం అంటే ఫిజికల్ ఆస్తి అని భావించే పెట్టుబడిదారులు, నష్టాల నుంచి రక్షణ కోసం ఎక్కువగా బంగారం కొనుగోలు చేస్తున్నారు.ఆర్థిక మాంద్యం, లేదా మార్కెట్ సంక్షోభం పరిస్థితులను ఎదుర్కొనే దృక్కోణం నుంచి భవిష్యత్తులో బంగారం ధరలు ఇంకా పెరిగే అవకాశం ఉన్నట్లు ఆర్థిక వేత్తలు భావిస్తున్నారు.అగ్నేయ ఆసియాలో బంగారం తవ్వకాలు తగ్గడం, ఇంకా కొన్ని ఇతర పర్యావరణ కారణాలు కూడా బంగారం ధరలకు ప్రభావం చూపుతుంటాయి.బంగారం ధరల పెరుగుదలపై ప్రభావం:పెళ్లిళ్ల మార్కెట్. బంగారం ధరలు పెరగడం వల్ల, పెళ్లిళ్ల ఆభరణాల కొనుగోలులో కొంత మందికి ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. పెళ్లిళ్లు జరుగుతున్నప్పుడు బంగారం కొనుగోలు చేసే వారికీ ఈ ధరలు సవాలుగా మారాయి.పెట్టుబడి అవసరం. బంగారం ధరలు పెరిగితే, పెట్టుబడుల కోసం బంగారం కొనుగోలు చేయాలని ఆలోచిస్తున్న వ్యక్తులు, ఇప్పుడు మరింత సమీక్ష చేసి, ముందుగా నిర్ణయం తీసుకుంటున్నారు.ఆర్థిక మాంద్యం వలన ఇతర ఆస్తుల ధరలు క్రమంగా తగ్గడంతో బంగారం పై ఎక్కువగా పెట్టుబడులు పెట్టాలని ఆలోచించే వారు సంఖ్య పెరిగింది. మీరు బంగారం కొనుగోలు చేసేందుకు లేదా పెట్టుబడి పెట్టేందుకు ఆసక్తి ఉంటే, తాజా ధరలు, మార్కెట్ ట్రెండ్స్‌ను గమనించటం అవసరం.

# అమెరికా పార్టీ ఎఫెక్ట్..! భారీగా పతనమైన టెస్లా షేర్లు.. గత ఆరునెలల్లో..



ప్రపంచంలోని అత్యంత ధనవంతుడైన ఎలోన్ మస్క్ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ కొత్త రాజకీయ పార్టీని ప్రారంభించాలా వద్దా అని ఒక ప్రశ్న అడిగారు. దాదాపు 65 శాతం మంది వినియోగదారులు ఈ ప్రశ్నకు అనుకూలంగా ఓటు వేశారు. దీని తర్వాత, ఎలోన్ మస్క్ 'అమెరికా పార్టీ' ఏర్పాటును ప్రకటించారు. ఎలోన్ మస్క్ వన్ బిగ్ బ్యూటిఫుల్ బిల్లును తీవ్రంగా విమర్శించాడు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్, టెస్లా అధినేత ఎలాన్ మస్క్ మధ్య వైరం కొనసాగుతూనే ఉంది. ఈ ప్రభావం మస్క్‌కు చెందిన టెస్లా సంస్థపై పడింది. టెస్లా షేర్లు 8శాతం మేర పడిపోయాయి. సోమవారం ప్రీ-మార్కెట్ ట్రేడింగ్‌లో ఎలక్ట్రిక్ వాహనాల తయారీ సంస్థ టెస్లా లిమిటెడ్ షేర్లు 7 శాతం పడిపోయాయి. ప్రీ-మార్కెట్ ట్రేడింగ్‌లో టెస్లా షేర్లు %వి%291.96కి చేరుకున్నాయి. వారాంతంలో దాని వ్యవస్థాపకుడు, %జఱూ% ఎలోన్ మస్క్ కొత్త రాజకీయ పార్టీని ప్రకటించిన తర్వాత టెస్లా షేర్లలో ఈ పతనం జరిగింది.గత ఆరు నెలల్లో టెస్లా షేర్లు 20 శాతానికి పైగా పడిపోయాయి. 52 వారాల గరిష్ట స్థాయి టెస్లా షేర్లు %వి%488.54. అదే సమయంలో, ఎలక్ట్రిక్ వాహనాల తయారీ సంస్థ షేర్ల 52 వారాల కనిష్ట స్థాయి %వి%182. ట్రంప్ తీసుకొచ్చిన 'బిగ్ బ్యూటిఫుల్'ను మస్క్ వ్యతిరేకించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ఇటీవలే కొత్త రాజకీయ పార్టీని కూడా ప్రకటించారు. మస్క్ చర్యలపై స్పందించిన ట్రంప్.. అతడు గాడితప్పారని విమర్శించారు. ప్రపంచంలోని అత్యంత ధనవంతుడైన ఎలోన్ మస్క్ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ %శ% లో కొత్త రాజకీయ పార్టీని ప్రారంభించాలా వద్దా అని ఒక ప్రశ్న అడిగారు. దాదాపు 65 శాతం మంది వినియోగదారులు ఈ ప్రశ్నకు అనుకూలంగా ఓటు వేశారు. దీని తర్వాత, ఎలోన్ మస్క్ 'అమెరికా పార్టీ' ఏర్పాటును ప్రకటించారు. ఎలోన్ మస్క్ వన్ బిగ్ బ్యూటిఫుల్ బిల్లును తీవ్రంగా విమర్శించాడు.

## డి-మార్ట్‌కి వెళ్తున్నారా..? ఈ రెండు రోజులు భారీ డిస్కౌంట్లు..! ఎక్కువ పొదుపు చేయాలంటే ఇది బెస్ట్ టైమ్..




ఈ డి-మార్ట్‌లో కిరాణా సామాగ్రి, సుగంధ ద్రవ్యాలు, బట్టలు, గృహోపకరణాలు సహా ప్రతిదీ ఒకే చోట అందుబాటులో లభిస్తాయి. ఈ వస్తువులలో చాలా వరకు %వీఖ్రా% కంటే తక్కువ ధరలకు అమ్ముడవుతాయి. కొన్నిసార్లు, ఇక్కడ కొన్ని రకాల ఉత్పత్తులను చాలా తక్కువ ధరలకు అందిస్తారు. వస్తువులను వాటి అసలు %వీఖ్రా%లో సగం ధరకే ఇక్కడ కొనుగోలు చేయవచ్చు. తరచుగాకిరాణా సామాగ్రి నుండి బట్టల వరకు ప్రతిదీ ఒకే పైకప్పు కింద అందిస్తుంది. ఇక్కడ అన్ని వస్తువులు %వీఖ్రా% కంటే తక్కువ ధరలకు లభిస్తాయి. అత్యధిక మంది గృహిణులు డి-మార్ట్ నుండి కొనడానికి ఇదే కారణం. అయితే,లో వస్తువుల ధరలు ప్రతిరోజూ ఒకేలా ఉంటాయని చాలా మంది అనుకుంటారు. కానీ ఇది నిజం కాదు. డిస్కౌంట్లు ఉత్పత్తిని బట్టి రోజురోజుకూ మారుతూ ఉంటాయి. కొనుగోలు చేసే ముందు ఏ వస్తువు ఏ రోజున అత్యల్ప ధరకు లభిస్తుందో తెలుసుకోవడం ముఖ్యం.ఈ డి-మార్ట్‌లో కిరాణా సామాగ్రి, సుగంధ ద్రవ్యాలు, బట్టలు, గృహోపకరణాలు సహా ప్రతిదీ ఒకే చోట అందుబాటులో లభిస్తాయి. ఈ వస్తువులలో చాలా వరకు %వీఖ్రా% కంటే తక్కువ ధరలకు అమ్ముడవుతాయి. కొన్నిసార్లు, ఇక్కడ కొన్ని రకాల ఉత్పత్తులను చాలా తక్కువ ధరలకు అందిస్తారు. వస్తువులను వాటి అసలు %వీఖ్రా%లో సగం ధరకే ఇక్కడ కొనుగోలు చేయవచ్చు. తరచుగా ఒకటి కొనండి-ఒకటి ఉచితంగా పొందండి (బైవన్ గెట్ వన్) ఆఫర్‌లను అందిస్తుంది. ఇలాంటి ఆఫర్ల ద్వారా కస్టమర్‌లు ఒకదాని ధరకు రెండు వస్తువులను పొందవచ్చు.డి-మార్ట్‌లో షాపింగ్ చేయడానికి చాలా మంది ఇష్టపడతారు. బడ్జెట్‌కు అనుకూలమైన ధరలకు ఇక్కడ అధిక-నాణ్యత వస్తువులు అందుబాటులో ఉండటం దీనికి కారణం. అయితే, ఇక్కడ ఏ రోజుల్లో ఉత్తమ డీల్స్ లభిస్తాయో అందరికీ తెలియదు. %ణమీుఖ్తీ% తన కస్టమర్ల కోసం ఎంపిక చేసిన రోజులలో ప్రత్యేక అమ్మకాలను నిర్వహిస్తుంది. వారాంతపు అమ్మకాలు (శుక్రవారం నుండి ఆదివారం వరకు) అంటే వారాంతంలో కిరాణా సామాగ్రి, దుస్తులు, చర్మ సంరక్షణ వస్తువులపై గొప్ప తగ్గింపులు అందుబాటులో ఉంటాయి.వారాంతపు రద్దీ తర్వాత మిగిలిన స్టాక్‌ను క్లియర్ చేయడానికి వారు సోమవారాల్లో క్లీన్-అప్ సేల్‌ను నిర్వహిస్తారు. ఇది నిర్దిష్ట వస్తువులపై అదనపు తగ్గింపులను అందిస్తుంది. ఈ సేల్ అన్ని శాఖలలో అందుబాటులో లేనప్పటికీ, అది అందుబాటులో ఉన్న చోట మీరు దీన్ని సద్వినియోగం చేసుకోవచ్చు. ఇప్పుడు, మీరు యాప్‌ని ఉపయోగిస్తే, మీరు కొన్ని రోజులలో, సాధారణంగా సోమవారాలు లేదా బుధవారాల్లో ఆన్‌లైన్-ప్రత్యేకమైన డీల్స్, కూపన్‌లను పొందవచ్చు. ఈ ఆఫర్‌లు ఆన్‌లైన్ ఆర్డర్‌లకు మాత్రమే వర్తిస్తాయి. ఏడాది పొడవున కంటే తక్కువ ధరలకు వస్తువులను విక్రయిస్తుంది. కాబట్టి, ఒక నిర్దిష్ట రోజున మాత్రమే చౌకగా లభిస్తాయని చెప్పలేం. కానీ, దీపావళి, హోలీ, క్రిస్మస్, నూతన సంవత్సరం వంటి పండుగల సమయంలో, ఎక్కువ డిస్కౌంట్లు అందుబాటులో ఉంటాయి.

## అలర్ట్.. బుధవారం స్కూళ్లు, కాలేజీలు, బ్యాంకులు బంద్..? కారణం ఏంటంటే..




కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలను, కార్పొరేట్ అనుకూల విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు భారత్ బంద్‌కు పిలుపునిచ్చాయి.. దేశంలోని 10 ప్రధాన కార్మిక సంఘాలు.. వాటి అనుబంధ సంఘాల ఐక్యవేదిక జూలై 9న (బుధవారం) భారత్ బంద్ కు పిలుపునిచ్చింది.కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలను, కార్పొరేట్ అనుకూల విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు భారత్ బంద్‌కు పిలుపునిచ్చాయి.. దేశంలోని 10 ప్రధాన కార్మిక సంఘాలు.. వాటి అనుబంధ సంఘాల ఐక్యవేదిక జూలై 9న (బుధవారం) భారత్ బంద్ కు పిలుపునిచ్చింది. కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక, రైతు వ్యతిరేక.. జాతి వ్యతిరేక విధానాలను అనుసరించడం.. హక్కులను కాలరాయడం.. కార్పొరేట్ అనుకూల విధానాలను నిరసిస్తూ ఈ బంద్ చేపట్టినట్లు కార్మిక సంఘాల నేతలు వెల్లడించారు. గత 10 ఏళ్లుగా వార్షిక కార్మిక సమావేశాలు నిర్వహించకుండా కేంద్రం కాలయాపన చేస్తుందని.. కార్మిక సంఘాలు ఆరోపిస్తున్నాయి. కాగా.. బ్యాంకింగ్, బీమా, పోస్టల్, నిర్మాణం వంటి ప్రభుత్వ సేవల రంగాలు సహా 25 కోట్లకు పైగా కార్మికులు జులై 9, బుధవారం దేశవ్యాప్త సమ్మెకు దిగనున్నారు. ఈ 'భారత్ బంద్' కారణంగా దేశవ్యాప్తంగా అనేక సేవలకు తీవ్ర అంతరాయం కలిగే అవకాశం ఉంది. ఈ సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయి.. అధికారిక, అనధికారిక/అసంఘటిత ఆర్థిక వ్యవస్థలోని అన్ని రంగాలలో యూనియన్లు కూడా ఈ బంద్ లో పాల్గొననున్నాయి.ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ నుంచి అమర్‌జీత్ కౌర్ పీటీఐ వార్తా సంస్థతో మాట్లాడుతూ.. 25 కోట్లకు పైగా కార్మికులు సమ్మెలో పాల్గొంటారన్నారు. గ్రామీణ కార్మికులు కూడా దేశవ్యాప్తంగా నిరసనలలో భాగస్వామ్యం అవుతారని తెలిపారు. కార్మిక శాఖ మంత్రి మన్సుఖ్ మాండవియాకు గతేడాది 17-సూత్రాల డిమాండ్ పత్రాన్ని సమర్పించినట్లు కార్మిక సంఘాల వేదిక తాజా ప్రకటనలో తెలిపింది.రేపు భారత్ బంద్ ఎందుకు..?గత 10 సంవత్సరాలుగా ప్రభుత్వం వార్షిక కార్మిక సదస్సును నిర్వహించడం లేదని, కార్మిక ప్రయోజనాలకు విరుద్ధంగా నిర్ణయాలు తీసుకుంటోందని, సమిష్టి నిర్ణయాలను బలహీనపరిచేందుకు, యూనియన్ల కార్యకలాపాలను నిర్వీర్యం చేయడానికి, 'వ్యాపారం చేయడంలో సౌలభ్యం' పేరుతో యజమానులకు అనుకూలంగా ఉండటానికి నాలుగు కార్మిక కోడ్‌లను విధించడానికి ప్రయత్నిస్తోందని యూనియన్ల ఫోరం తన ప్రకటనలో ఆరోపించింది. ప్రభుత్వం దేశ సంక్షేమాన్ని పక్కనపెట్టి, విదేశీ %-% భారతీయ కార్పొరేట్ల ప్రయోజనాల కోసం పనిచేస్తోందని, దాని విధానాలను తీవ్రంగా అనుసరిస్తున్న తీరు చూస్తే ఇది స్పష్టంగా కనిపిస్తుందని ఫోరం పేర్కొంది. ప్రభుత్వ రంగ సంస్థలు, ప్రజా సేవల ప్రైవేటీకరణ, అవుట్‌సోర్సింగ్, కాంట్రాక్టరీకరణ, కార్మికులను సాధారణీకరణ చేసే విధానాలకు వ్యతిరేకంగా కార్మిక సంఘాలు పోరాడుతున్నాయని తెలిపింది.బ్యాంకులు, పాఠశాలలు, కళాశాలలు రేపు తెరిచే ఉంటాయా?భారత్ బంద్ కారణంగా బ్యాంకింగ్, పోస్టల్, బొగ్గు గనులు, కర్మాగారాలు, ప్రభుత్వ రవాణా సేవలు ప్రభావితమవుతాయని హింద్ మజ్దూర్ సభ నుంచి హర్భజన్ సింగ్ సిద్ధూ పీటీఐ వార్తా సంస్థకు తెలిపారు.అంతేకాకుండా, బ్యాంకు ఉద్యోగుల సంఘం సోమవారం మాట్లాడుతూ.. బ్యాంకింగ్ రంగం ఈ భారత్ బంద్‌లో పాల్గొంటుందని తెలిపింది. ఆల్ ఇండియా బ్యాంక్ ఎంప్లాయిస్ అసోసియేషన్?కు అనుబంధంగా ఉన్న బెంగాల్ ప్రావిన్షియల్ బ్యాంక్ ఎంప్లాయిస్ అసోసియేషన్, బీమా రంగం కూడా సమ్మెలో చేరాలని నిర్ణయించుకున్నాయి.జులై 9న దేశంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగవచ్చు, ఎందుకంటే 27 లక్షలకు పైగా విద్యుత్ కార్మికులు రేపటి భారత్ బంద్‌లో పాల్గొననున్నారు.జులై 9న బ్యాంకులు, ఇతర ప్రభుత్వ కార్యాలయాలకు అధికారిక సెలవు ప్రకటించనప్పటికీ, సేవలకు అంతరాయం ఏర్పడే అవకాశం ఉంది.భారత్ బంద్ కారణంగా పాఠశాలలు, కళాశాలలకు ఎటువంటి సెలవు నోటిఫికేషన్లను రాష్ట్రాలు ఇంకా జారీ చేయలేదు. కావున అవి తెరిచే ఉంటాయని భావిస్తున్నారు. దీనిపై సాయంత్రం వరకు మరింత స్పష్టత రానుంది. అయితే, కొన్ని రాష్ట్రాల్లో స్కూళ్లు, కాలేజీలు బంద్ అయ్యే అవకాశం ఉంది.

# సినిమా చిత్రం

## 'మిరాయ్' టీజర్.. గూస్ బంప్స్ పక్కా..




హనుమాన్ మూవీతో టాలీవుడ్ యంగ్ హీరో తేజ సజ్జా ఎలాంటి గుర్తింపు సంపాదించుకున్నారో అందరికీ తెలిసిందే. ఇప్పుడు మిరాయ్ తో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. సూపర్ యోధగా సినిమాలో కనిపించనున్నారు. అయితే అనౌన్స్మెంట్ నుంచే మూవీపై ఆడియన్స్ లో భారీ అంచనాలు నెలకొన్నాయి. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహిస్తున్న మిరాయ్ మూవీలో రితికా నాయక్ హీరోయిన్ గా నటిస్తున్నారు. మంచు మనోజ్ కీలక పాత్ర పోషిస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై టీజీ విశ్వప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మిస్తున్నారు. సెప్టెంబర్ 5వ తేదీన విడుదల కానున్న మిరాయ్ మూవీపై ఇప్పటికే ఆడియన్స్ మంచి హోప్స్ పెట్టుకున్నారు. ఇప్పటికే సినిమా నుంచి విడుదలైన పోస్టర్లు, స్పెషల్ గ్లింప్స్ లు సూపర్ రెస్పాన్స్ అందుకున్నాయి. తాజాగా మోస్ట్ అవైటెడ్ టీజర్ ను మేకర్స్ రిలీజ్ చేశారు. జరబోయేది మారణహోమం.. శిథిలం కాబోతుంది అశోకుడి ఆశయం.. కలియుగంలో పుట్టిన ఏ శక్తి దీన్ని ఆపలేదు అంటూ జయరాం డైలాగ్ తో టీజర్ గ్రాండ్ గా మొదలైంది. ఆ తర్వాత మంచు మనోజ్ ఎంట్రీ ఇచ్చారు. ఇట్స్ మై టర్న్ అంటూ ఆసక్తి రేపారు. శ్రియ కీలక పాత్రలో కనిపించారు. ఇంతలో యోధగా తేజ.. తొమ్మిది పుస్తకాలు.. 100 ప్రశ్నలు.. ఒక స్టిక్.. బిగ్ అడ్వెంచర్ అంటూ టీజర్ ను మరో రేంజ్ లోకి తీసుకెళ్లారు. ఓవరాల్ గా టీజర్.. గూస్ బంప్స్ తెప్పిస్తుందని చెప్పడంలో డౌట్ అక్కర్లేదు. డిస్ట్రిబ్యూటర్ ఫుల్ ఫైర్ ఏదేమైనా మిరాయ్ టీజర్ మాత్రం ఊహించని రతిలో ఉంది. మంచు మనోజ్, తేజ సజ్జా నటన అదిరిపోయింది. గౌర హరి అందించిన బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ అయితే వేరే లెవెల్. టీజర్ లోని విజువల్స్ అయితే హాలీవుడ్ మూవీని తలపించినట్లు ఉన్నాయి. చివర్లో రాముని రాకపై చూపించిన విజువల్ ఊహించని రీతిలో ఉందనే చెప్పాలి. ముఖ్యంగా నిర్మాతల రిచ్ వాల్యూస్ క్లియర్ గా కనిపిస్తున్నాయి. అద్భుతంగా ఉన్నాయి. మంచు మనోజ్, తేజ సజ్జా యాక్షన్ సీన్స్ లో ఎక్కడా అస్సలు కాంప్రమైజ్ అయినట్లు లేదు. ప్రతీ విషయంలో డైరెక్టర్ జాగ్రత్తలు తీసుకున్నట్లు స్పష్టంగా కనిపిస్తుంది. రితికా నాయక్ స్క్రీన్ ప్రెజెన్స్ కూడా బాగుంది. అలా టీజర్ ఇప్పుడు అందరినీ

## విశ్వంభర అదంత ఈజీ కాదంతే..?



మెగాస్టార్ చిరంజీవి వశిష్ట కాంబినేషన్ లో వస్తున్న విశ్వంభర సినిమా త్వరలో రిలీజ్ కాబోతుంది. యువి క్రియేషన్స్ బ్యానర్ లో భారీ బడ్జెట్ తో ఈ సినిమా తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమాలో త్రిష హీరోయిన్ గా నటిస్తుండగా ఎం.ఎం కీరవాణి మ్యూజిక్ అందిస్తున్నారు. ఐతే ఈ సినిమాను అసలైతే ఈ సంక్రాంతికే రిలీజ్ చేయాలని అనుకున్నారు కానీ అది కుదరలేదు. సమ్మర్ కైనా వస్తుందనుకున్న మెగా ఫ్యాన్స్ కి నిరాశ తప్పలేదు. మెగాస్టార్ చిరంజీవి బర్త్ డే కానుకగా విశ్వంభర రిలీజ్ ఉంటుందని అంటున్నారు. అది కూడా అఫీషియల్ గా చెప్పలేదు. ఐతే విశ్వంభర సినిమా గ్రాఫిక్స్ కి ఎక్కువ టైం తీసుకుంటున్నారని తెలుస్తుంది. సినిమాలో వి.ఎఫ్.ఎక్స్ వర్క్ సినిమాకు చాలా ఇంపార్టెంట్ అనే కారణంతోనే కాస్త ఎక్కువ ఫోకస్ తో ఆ పనులు చేస్తున్నారట. ఐతే ఈమధ్య గ్రాఫిక్స్ తో కూడిన సినిమాల విషయంలో కూడా ఆడియన్స్ చాలా అబ్సర్వేట్ చేస్తున్నారు. ముఖ్యంగా హాలీవుడ్ సినిమాల్లో గ్రాఫిక్స్ ని కూడా చూసే వెసులు బాటు ఉంది కాబట్టి కచ్చితంగా విశ్వంభర సినిమాను వాటితో పోల్చే ఛాన్స్ ఉంటుంది. మరి విశ్వంభర టీం ఆ విషయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటున్నారు అన్నది చూడాలి. మెగాస్టార్ చిరంజీవి జగదేక వీరుడు అతిలోకసుందరి సినిమా రేంజ్ లో విశ్వంభర ని తెరకెక్కిస్తున్నారు. ఐతే ఈ సినిమా వచ్చి 30 ఏళ్ల పైన అవుతుంది సో ఇప్పుడు విశ్వంభరతో నెక్స్ట్ లెవెల్ టార్గెట్ పెట్టారని తెలుస్తుంది. డిస్ట్రిబ్యూటర్ ఫుల్ ఫైర్ మెగాస్టార్ చిరంజీవి కూడా విశ్వంభర సినిమా మీద చాలా హోప్స్ తో ఉన్నట్టు అనిపిస్తుంది. ఈ సినిమా ఆయన పార్ట్ పూర్తి కాగా నెక్స్ట్ చేస్తున్న అనిల్ రావిపూడి సినిమా షూటింగ్ లో పాల్గొంటున్నారు చిరు. ఐతే విశ్వంభర రిలీజ్ ఎప్పుడు సినిమా ప్రమోషన్స్ ఎప్పుడు మొదలు పెడతారు అన్నది తెలియాల్సి ఉంది. త్రిష తో పాటు ఈ సినిమాలో మీనాక్షి చౌదరి, ఆషిక రంగనాథ్ లు కూడా ఇంపార్టెంట్ రోల్స్ లో నటిస్తున్నారని తెలుస్తుంది. విశ్వంభర సినిమా మరోసారి ఆడియన్స్ కి ఒక సూపర్ విజువల్ ట్రీట్ ఇచ్చేందుకు రాబోతుంది. ఈ సినిమాపై ఉన్న అంచనాలను అందుకుంటే మాత్రం పాన్ ఇండియా లెవెల్ లో సంచల నాలు క్రియేట్ చేస్తుందని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు.

## 'కుబేర' బిగ్ అప్‌డేట్ వచ్చింది చూశారా..!



కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్, తెలుగు స్టార్ డైరెక్టర్ శేఖర్ కమ్ముల కాంబోలో రూపొందిన సినిమా 'కుబేర'. ఈ సినిమాలో నాగార్జున కీలక పాత్రలో నటించగా, రష్మిక మందన్న హీరోయిన్‌గా నటించడంతో టాలీవుడ్‌లోనూ అంచనాలు భారీగా ఉన్నాయి. తమిళ్‌తో పాటు, తెలుగులో ఏక కాలంలో రూపొందిన కుబేర సినిమాను జూన్ 20న ప్రేక్షకుల ముందుకు తీసుకు రాబోతున్నారు. కుబేర సినిమా ట్రైలర్ ఇటీవలే విడుదలైంది. నాగార్జున పాత్రతో పాటు ధనుష్ పాత్రపై ఆసక్తి పెరుగుతూనే ఉంది. ఇద్దరి మధ్య ఉండే సంబంధం, ఇద్దరిని కలిపే పరిస్థితులు చాలా ఆసక్తిగా ఉంటాయని ట్రైలర్ ను చూస్తే అనిపిస్తుంది అంటూ ప్రేక్షకులు కామెంట్ చేస్తున్నారు. టాలీవుడ్‌లో చాలా కాలం క్రితమే ఆడియో విడుదల కార్యక్రమాలు కాల గర్భంలో కలిసి పోయాయి. కానీ తమిళనాట ఇంకా ఆడియో విడుదల కార్యక్రమాలు జరుగుతున్నాయి. తెలుగు సినిమా ఇండస్ట్రీలో ఉండే ప్రీ రిలీజ్ ఈవెంట్‌లు కోలీవుడ్‌లో ఉండవు. అందుకే కుబేర సినిమాకు చెన్నైలో భారీ ఎత్తున ఆడియో విడుదల కార్యక్రమం ను నిర్వహించేందుకు గాను ఏర్పాట్లు జరిగాయి. కుబేర సినిమా ఆడియో విడుదలకు సంబంధించిన అధికారిక ప్రకటన వచ్చింది. జూన్ 1 న చెన్నైలోని శ్రీ సాయిరామ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ లియో ముత్తు ఇండోర్ స్టేడియంలో ఈ బిగ్ ఈవెంట్‌ను చేయబోతున్నారు. తెలుగు ఈవెంట్ సంస్థ అయిన శ్రేయాస్ మీడియ ఈ ఆడియో విడుదల కార్యక్రమం ను నిర్వహించనుంది. ే కుబేర ఆడియో విడుదల కార్యక్రమంకు నాగార్జున హాజరు అయ్యే అవకాశాలు ఉన్నాయి. అంతే కాకుండా రష్మిక మందన్న సైతం పాల్గొంటుందని తెలుస్తోంది. ధనుష్, నాగార్జున, రష్మిక మందన్న ముగ్గురు ఆడియో విడుదల కార్యక్రమంలో పాల్గొంటే కచ్చితంగా బిగ్ సక్సెస్ కావడం ఖాయం. ధనుష్ ఫ్యాన్స్ ఈ సినిమా కోసం ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ధనుష్ తెలుగు దర్శకుడితో కలిసి చేస్తున్న రెండో సినిమా ఇది. కనుక ఆయన అభిమానులతో పాటు, తెలుగు ప్రేక్షకుల్లోనూ అంచనాలు భారీగా ఉన్నాయి. అంచనాలకు తగ్గట్లుగా దర్శకుడు శేఖర్ కమ్ముల ఈ సినిమాను రూపొందించారని ట్రైలర్‌ను చూస్తే అర్థం అవుతుంది. డిస్ట్రిబ్యూటర్ ఫుల్ ఫైర్ సాధారణంగా ధనుష్ సినిమాలు చాలా స్పీడ్‌గా రూపొందుతూ ఉంటాయి. కానీ కుబేరా సినిమాకు ఎక్కువ సమయం తీసుకున్నాడు. దర్శకుడు శేఖర్ కమ్ముల ఈ సినిమా ప్రీ ప్రొడక్షన్ వర్క్‌కి ఏడాది సమయం తీసుకున్నాడు. అలాగే సినిమా షూటింగ్‌కి సైతం ఎక్కువ సమయం తీసుకున్నాడు. దాంతో ఈ సినిమా ప్రకటించినప్పటి ఇప్పటి వరకు దాదాపు రెండేళ్ల సమయం పట్టింది. ధనుష్ ఫ్యాన్స్ మాత్రమే అన్ని వర్గాల వారిని మెప్పించే విధంగా కుబేరా సినిమా ఉండే అవకాశాలు ఉన్నాయి. కుబేర సినిమాతో పాటు ధనుష్ మరో రెండు సినిమాలతో ఈ ఏడాది ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలు ఉన్నాయి. అందులో ధనుష్ సొంత దర్శకత్వంలో సినిమా కూడా ఉండబోతుంది.



## దీపికా రిజెక్ట్ చేసిన సినిమాలివే



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, సందీప్ రెడ్డి వంగా కాంబినేషన్ లో తెరకెక్కనున్న భారీ బడ్జెట్ సినిమా స్పిరిట్. అనౌన్స్‌మెంట్ తోనే భారీ అంచనాలు సాధించిన ఈ సినిమా ఎప్పుడెప్పుడు సెట్స్ పైకి వెళ్తుందా అని డార్లింగ్ ఫ్యాన్స్ ఎంతో ఆతృతగా ఎదురుచూస్తున్నారు. అయితే ఈ సినిమాలో బాలీవుడ్ స్టార్ దీపికా పదుకొణె హీరోయిన్ గా నటిస్తుందని అందరూ అనుకున్నారు. కానీ తర్వాత కొన్ని కారణాల వల్ల ఆమె ప్రాజెక్టు నుంచి తప్పుకుందని కొంద రంటుంటే, మరికొందరు కావాలనే దీపికాను స్పిరిట్ నుంచి తప్పించారని అన్నారు. కారణా లేవైనా సరే దీపికా మాత్రం స్పిరిట్ లో నటిం చడం లేదు. సందీప్ రెడ్డి దర్శకత్వంలో ప్రభాస్ పక్కన దీపికా నటిస్తే బావుంటుందని ఆయన ఫ్యాన్స్ ఎంతో ఆశపడ్డారు కానీ ఆ ఛాన్స్ ను దీపికా మిస్ చేసుకుంది. డిస్ట్రిబ్యూటర్ ఫుల్ ఫైర్ అయితే దీపికా ఇన్నేళ్ల తన కెరీర్లో వివిధ కారణాలతో కొన్ని సినిమాలను మిస్ చేసుకుంది. అలా అమ్మడు మిస్ చేసుకున్న సినిమాల్లో కొన్ని సినిమాలు సూపర్ హిట్లు కాగా మరికొన్ని యావరేజ్ గా నిలిచాయి. అయితే దీపిక చేయలేక నో చెప్పిన సినిమాల లిస్ట్ కాస్త పెద్దగానే ఉంది. మరి లిస్ట్ ఏంటి? వాటిలో బ్లాక్ బస్టర్ గా నిలిచిన సినిమాలేంటన్నది చూద్దాం. సంజయ్ లీలా భన్సాలీ దర్శకత్వంలో 2022లో తెరకెక్కిన గుంగూబాయి కథియావాడి సినిమా ఆఫర్ ముందుగా దీపికాకే వచ్చిందట. కానీ అప్పుడు కొన్ని కారణాల వల్ల దీపికా ఆ సినిమాను చేయలేకపోయింది. దీంతో ఆ ఛాన్స్ అలియా భట్ కు వెళ్లింది. ఆ సినిమాలో తన నటనకు అలియా ఏకంగా నేషనల్ అవార్డును కూడా అందుకుందనే విషయం తెలిసిందే. ఇక రణ్‌బీర్ కపూర్ హీరోగా 2011లో వచ్చిన రాక్‌స్టార్ సినిమాను కూడా దీపికా చేయాల్సింది. దీపికా ముందుగా ఈ సినిమాను చేద్దామనుకున్నప్పటికీ ఆ తర్వాత కాల్షీట్స్ కుదరకపోవడంతో ఒప్పుకోలేకపోయింది. ఈ సినిమా కూడా సూపర్ హిట్ గా నిలిచింది. 2016లో వచ్చిన సుల్తాన్ సినిమా ఆఫర్ కూడా ముందు దీపికాకే వెళ్లింది కానీ వేరే ప్రాజెక్టులతో బిజీగా ఉండటం వల్ల సుల్తాన్ ను చేయలేకపోయింది దీపికా. 2015లో వచ్చి ఫాస్ట్ అండ్ ఫ్యూరియస్7లో కూడా దీపికా యాక్ట్ చేయాల్సింది. కానీ అదే టైమ్ లో దీపికా రామ్ లీలా సినిమా చేస్తున్నందునఈ సినిమాను రిజెక్ట్ చేసింది. ఈ సినిమా కూడా బ్లాక్ బస్టర్ గా నిలిచింది. 2013లో ధూమ్3 సినిమాలో ఆఫర్ వచ్చినప్పటికీ ఆ టైమ్ లో తన డేట్స్ ఖాళీగా లేకపోవడంతో దాన్ని మిస్ చేసుకుంది. ఇక జబ్ తక్ హై జాన్ సినిమాలో కోసం కూడా ముందుగా దీపికానే అప్రోచ్ అయ్యారట. ఆమె రిజెక్ట్ చెయ్యడంతోనే ఆ ఛాన్స్ కత్రినా కైఫ్ కు వెళ్లింది.

## 'సలార్' మళ్లీ నెం.1... ఇదే సాక్ష్యం



హీరోగా ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో రూపొందిన 'సలార్' సినిమా 2023 డిసెంబర్‌లో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. కేజీఎఫ్ సినిమా సూపర్ హిట్ నేపథ్యంలో సలార్ సినిమాపై మొదటి నుంచి అంచనాలు భారీగా పెరిగాయి. అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా సలార్ సినిమాను భారీ యాక్షన్ సన్నివేశాలతో ప్రశాంత్ నీల్ రూపొందించాడు. ప్రభాస్ ఫ్యాన్స్ మాత్రమే కాకుండా అన్ని భాషల్లోనూ యాక్షన్ సినిమాలను ఇష్టపడే వారు ఈ సినిమాను తెగ ఆధరించారు. దాంతో థియేట్రికల్ రిలీజ్ అయ్యి దాదాపుగా వెయ్యి కోట్ల వసూళ్లు రాబట్టగా, ఓటీటీ స్ట్రీమింగ్‌లో ఎన్నో రికార్డ్‌లను ఈ సినిమా దక్కించుకుని అరుదైన సినిమాగా నిలిచింది. సాధారణంగా అన్ని సినిమాలు ఒకటి లేదా రెండు ఓటీటీల్లో మాత్రమే స్ట్రీమింగ్ అవుతూ ఉంటాయి. కానీ ఈ సినిమా ఏకంగా ఏడు ఓటీటీ ప్లాట్ ఫామ్స్‌లో స్ట్రీమింగ్ అయింది. థియేట్రికల్ రిలీజ్ అయిన నెల రోజుల తర్వాత ఓటీటీ స్ట్రీమింగ్ మొదలు పెట్టిన సలార్ అన్ని భాషల్లోనూ విశేష ఆదరణ సొంతం చేసుకుంది. ఈ మధ్య కాలంలో ఓటీటీ ప్లాట్ ఫామ్స్ ఎక్కువగా ఆన్‌డ్రాయిడ్ టీవీల్లో వాడుతూ ఉన్నారు. మొబైల్‌లో ఓటీటీలను వినియోగించడం కాస్త తక్కువే అని చెప్పాలి. అయితే సలార్ సినిమా మొబైల్ స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్‌లలో అత్యధికంగా చూడబడిన సినిమాగా నిలిచింది అంటూ నిల్సన్ అనే సంస్థ సోషల్ మీడియా ద్వారా ప్రకటించింది. నెట్‌ఫ్లిక్స్, అమెజాన్ ప్రైమ్ వీడియో, జియో హాట్ స్టార్, సోనీ లివ్, జీ5, ఎంఎక్స్ ప్లేయర్ ఇలా పలు భాషల్లో వివిధ భాషల్లో సలార్ అందుబాటులో ఉంది. లక్ష కంటే ఎక్కువ జనాభా ఉన్న పట్టణాల్లో 18 నుంచి 45 సంవత్సరాల మధ్య వయస్కులు మొబైల్ ద్వారా సలార్ సినిమాను చూసినట్లుగా నిల్సన్ సర్వేలో వెల్లడి అయింది. మొబైల్ ఓటీటీ ప్లాట్‌ఫామ్స్ ల్లో ఎక్కువగా వెబ్ సిరీస్‌లను చూస్తూ ఉంటారని, ఆ తర్వాత ఇంగ్లీష్ వెబ్ సిరీస్‌లను చూస్తూ ఉంటారు. కానీ మార్చి 2025 లెక్కల ప్రకారం సలార్ సినిమాను మొబైల్ స్క్రీన్ పై అత్యధికులు చూశారని వెల్లడి అయింది. ప్రభాస్ అభిమానులు ఈ విషయాన్ని సోషల్ మీడియా ద్వారా ప్రముఖంగా షేర్ చేస్తూ సందడి చేస్తున్నారు. డిస్ట్రిబ్యూటర్ ఫుల్ ఫైర్ సలార్ సినిమా పార్ట్ 1 లో మిగిలి ఉన్న ప్రశ్నలకు పార్ట్ 2 లో సమాధానం చెప్పాల్సి ఉంది. ఎన్నో ప్రశ్నాలకు ప్రశాంత్ నీల్ సలార్ 2 లో సమాధానం ఇస్తాడని అభిమానులు, సినీ ప్రేమికులు, ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. కానీ ప్రశాంత్ నీల్ ప్రస్తుతం ఎన్టీఆర్ సినిమాతో బిజీగా ఉన్నాడు. దాంతో ప్రభాస్, ప్రశాంత్ నీల్ కాంబో 'సలార్ 2' ఎప్పుడు మళ్లీ సెట్స్ పైకి వెళ్తుందా అని అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. మెజార్టీ పార్ట్ షూటింగ్ పూర్తి చేసి ఉంటాడని కొందరు అంటూ ఉంటే, సలార్ 2 సినిమా షూటింగ్ ఇంకా ప్రారంభం కాలేదని కొందరు అంటున్నారు. మొత్తానికి సలార్ విడుదలై దాదాపు రెండేళ్లు కావస్తున్నా వార్తల్లో నిలుస్తూనే

## జైలర్2లో బాలీవుడ్ సీనియర్ హీరోయిన్?

కోలీవుడ్ సూపర్ స్టార్ రజినీకాంత్ ఏడు పదుల వయసులో కూడా ఫుల్ యాక్టివ్ గా సినిమాలు చేస్తున్నారు. ప్రస్తుతం సౌత్ స్టార్ డైరెక్టర్ లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో కూలీ సినిమా చేస్తున్నారు రజినీకాంత్. ఇప్పటికే ఆ సినిమాకు సంబంధించిన షూటింగ్ ను పూర్తి చేసిన రజినీకాంత్ తన తర్వాతి సినిమాను జైలర్ ఫేమ్ నెల్సన్ దిలీప్ కుమార్ దర్శకత్వంలో చేయనున్న సంగతి తెలిసిందే. జైలర్ సినిమాతో రజినీకాంత్ సృష్టించిన అల్లకల్లోలం మామూలుది కాదు. సినిమాలో తన వయసుకి తగ్గ పాత్ర పోషించి అందరినీ ఆకట్టుకున్న రజినీకాంత్ ఆ సినిమాతో తన కెరీర్ బెస్ట్ హిట్స్ లో ఒకటిగా జైలర్ ను నిలిపారు. అలాంటి జైలర్ కు సీక్వెల్ గా ఇప్పుడు జైలర్2 వస్తోంది. ఈ సినిమా స్క్రిప్ట్ పై డైరెక్టర్ నెల్సన్ దిలీప్ కుమార్ గత కొంతకాలంగా వర్క్ చేస్తున్నాడు. మొన్నా మధ్య అనౌన్స్ అయిన ఈ సినిమాకు ఆల్రెడీ యాక్టర్ల ఎంపిక కూడా స్టార్ట్ అయింది. ఈ సినిమాలో రజినీకాంత్ సరసన విద్యాబాలన్ ను ఎంపిక చేసినట్టు కోలీవుడ్ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. జైలర్1లో రజినీకి భార్యగా రమ్యకృష్ణ కనిపించగా, ఇప్పుడు ఆయన పక్కన విద్యా బాలన్ ను ఎందుకు తీసుకుంటున్నారనేది ఇంట్రెస్టింగ్ గా మారింది. జైలర్ లో ఎలాగైతే శివరాజ్ కుమార్, మోహన్ లాల్, జాకీ ష్రాఫ్ గెస్ట్ రోల్స్ లో కనిపించారో, ఇప్పుడు జైలర్2 లో కూడా అలానే సర్‌ప్రైజింగ్ రోల్స్ ఉంటాయని అంటున్నారు. ఇప్పటికే ఈ సినిమాలో నందమూరి బాలయ్య ఓ గెస్ట్ రోల్ లో కనిపించనున్నాడనే వార్త బయటికొచ్చింది. తాజాగా కింగ్ నాగార్జున జైలర్2లో విలన్ గా కనిపించబోతున్నాడని అంటున్నారు. కూలీలో ఇప్పటికే రజినీతో కలిసి స్క్రీన్ షేర్ చేసుకున్న నాగ్, ఇప్పుడు మరోసారి జైలర్2 లో స్క్రీన్ షేర్ చేసుకోబోతున్నాడట.

Printed,Published and Owned by GILAKARA SRIDHAR, Printed at M/S Kakatiya Printers ,H.NO. 24-91/72,73,74 IDA Uppal, Uppal Mandal,Medchal Malkajgiri District,Telangana, Published at,H.NO.1-5-631/276,Abedkar Colony,Old Alwal Village,Alwal Mandal,Medchal Malkajgiri District,Telangana,cell 6305539214,Editor GILAKARA SRIDHAR,RNI NO,TEL TEL/2016/71618. gmail: maroudayam20@gmail.com